
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 289 | సోమవారం 15-06-2026 | ఎడిటర్: వి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## ఇరాన్, అమెరికా డీల్ ఫైనల్

### భగ్గుమన్న ఇరాన్ ప్రజలు




- ఒప్పందానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు
- దేశ ప్రయోజనాలను పాలకులు తాకట్టు పెట్టారంటూ నిరసనలు

2

## గాల్లో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు..

- ఆరుగురు మృతి.. బ్రెజిల్‌లో ఘటన



2

# నేనే రోడ్‌పైకి వస్తా

### వర్షాల పైన రివ్యూ పెట్టి..
### నేను సూచనలిచ్చినా మీరు పట్టించుకోలేదు

- వర్షం పడినప్పుడు.. యంత్రాంగమంతా ఫీల్డ్‌లో ఉండాల్సిందే
- మున్సిపల్ - పోలీసు విభాగాల మధ్య సమన్వయం లేదు
- ఇలాగైతే ఎలా... ప్రాజెక్టుల వద్ద అప్రమత్తంగా ఉండండి
- రైతు వేదికల్లో యూరియా ఇవ్వండి
- అధికారులందరికీ సీఎం క్లాస్

వర్షం కురిసిన సమయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు రోడ్లపైన ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైతే తానే స్వయంగా రోడ్‌పైకి వస్తానని స్పష్టం చేశారు. వర్షం వల్ల ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు వస్తే సహించబోనన్నారు. ట్రాఫిక్ డిపార్ట్మెంట్‌లో తక్షణమే ఖాళీలు పూర్తి చేయాలని సూచించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో వర్షాలు, ప్రకృతి విపత్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష ఆదివారం సమీక్షించారు. వర్షాల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

వర్షం వల్ల ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు తప్పవు



2

# అర్హులైన ప్రతి ఒక్క ఓటు కాపాడుకోవటమే లక్ష్యం

- బొంగ్లూర్ లో నియోజకవర్గ కాంగ్రెస్ బీఎల్ఏలకు శిక్షణా కార్యక్రమం...
- హాజరైన ఎంపీ చామల, పీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ రామ్మోహన్ రెడ్డి...

**ఇబ్రహీంపట్నం/సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 14**
రాష్ట్రంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) వేళ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఓటునూ కాపాడుకోవటమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ కు శిక్షణా కార్యక్రమాన్నిబొంగ్లూర్ గేటు వద్ద ప్రమిదా గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పీసీసీ ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మల్ రెడ్డి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియతో కాంగ్రెస్ ఓట్లు పెద్ద ఎత్తున తొలగించబడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే... పార్టీకి నష్టం చేకూర్చే ప్రమాదం ఉందని చెప్పారు. బీఎల్ఓలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో సాగుతూ.... ఒక్క ఓటు కూడా వృథా అవ్వకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుందని చెప్పారు. అనంతరం, ఎంపీ చామల మాట్లాడుతూ....

-మిగతా 2 లో



2

## అమెరికాకు మోడీ విధేయుడైన సేవకుడు!

- ట్రంప్ ఆదేశాలను యథాతథంగా పాటిస్తున్నారు
- భారతీయుల మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు చెప్పలేదు
- సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా?
- మోడీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

## భారత్‌కు రండి... పెట్టుబడులు పెట్టండి

భారత్ ఇన్నొవేట్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోడీ, మాక్రాన్



2



## సింగరేణిలో దోపిడీదారులకు స్థానం లేదు

- కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే క్షమించం
- రాజకీయ స్వార్థం కోసం సింగరేణి ప్రతిష్టను దెబ్బతీస్తారా?
- శ్రీరామ్‌పూర్ ఓపెన్ కాస్ట్ బొగ్గు గని సందర్శనలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫైర్

**హైదరాబాద్, /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 14**
సింగరేణిలో దోపిడీదారులకు స్థానం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలపై ఆయన మరోసారి నిప్పులు చెరిగారు. తమ రాజకీయ స్వార్థం కోసం సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సింగరేణి గురించి ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై సమాధానం చెప్పేందుకు ఆదివారం నాడు మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌస్ తనిఖీ నిర్వహించి, వాస్తవాలను వెల్లడించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. సింగరేణి సంస్థపై జరుగుతున్న ప్రచారంలో ఏది నిజం,

-మిగతా 2 లో



## భద్రాద్రి జిల్లాలో భూప్రకంపనలు

- 52 రోజుల వేసవి సెలవుల తర్వాత
- ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్

**భద్రాద్రి కొత్తగూడెం/7/సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 14**
: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతాల్లో శనివారం అర్ధరాత్రి 2.26 గంటల తర్వాత స్వల్పంగా భూమి కంపించడంతో పిల్లలతో పాటు పెద్దలు భయాందోళనతో రోడ్లపైకి పరుగులు తీశారు. ఈ ప్రకంపనలను జాతీయ భూకంప విజ్ఞాన కేంద్రం- ఎన్‌సీఎస్ అధికారులు నిర్ధారించారు. రిక్టర్ స్కేల్‌పై 3.8గా నమోదైనట్టు వెల్లడించారు. ఈ భూకంప కేంద్రం ఏపీలోని

-మిగతా 2 లో

## 'ఇండియా'పార్టీల్లో అంతర్మథనం

- కాంగ్రెస్ వెన్నుపోటు రాజకీయాలతో ఇప్పటికే దూరమైన డీఎంకే, ఆప్
- రాహుల్ వైఖరితో పార్టీల్లో విసుగు
- 'హగ్' వ్యాఖ్యలపై లెఫ్ట్ గరం గరం

2




## దేశం దశ, దిశను మార్చేది యువతే

- భయం, ద్వేషం లేని భారత్ సీజేపీ లక్ష్యం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తప్పించాలి
- ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్
- ఇందిరా పార్క్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ధర్నా
- డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐతో పాటు యువజన, విద్యార్థి, స్వచ్ఛంద సంస్థల మద్దతు

2






## నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

- 52 రోజుల వేసవి సెలవుల తర్వాత
- ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్

**హైదరాబాద్/సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 14**
రాష్ట్రంలోని బడులు తెరుచుకునేందుకు వేళైంది. 52 రోజుల వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుండగా.. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం(బ్రేక్‌ఫాస్ట్)తోపాటు పాలు కూడా అందించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, యూఆర్ఎస్‌లతోపాటు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు కూడా వేసవి సెలవులు కొనసాగాయి. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమై జూన్ 11 వరకు కొనసాగనున్నట్టు 2025-26

-మిగతా 2 లో

# ఇరాన్, అమెరికా డీల్ ఫైనల్

**-భగ్గుమన్న ఇరాన్ ప్రజలు**
**-ఒప్పందానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు**
**- దేశ ప్రయోజనాలను పాలకులు తాకట్టు పెట్టారంటూ నిరసనలు**




తెహ్రాన్,
యూఎస్‌తో డీల్ విషయంలో ఇరాన్‌లోని అతివాదులు నిరసన బాట పట్టారు. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అరాగ్జీ, పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ ఖాలీబ్ కు వ్యతిరేకంగా నిరసనలకు తెరతీశారు. నేడు ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో పాటు పాక్ కూడా ప్రకటించడంతో ఇరాన్‌లో నిరసనలు మిన్నంటుతున్నాయి. ఇరాన్ అధికార వర్గాలు మాత్రం ఈ విషయంపై అచితూచి స్పందిస్తున్నాయి. అయినప్పటికీ, తమ దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగేలా విదేశాంగ శాఖ మంత్రి, స్పీకర్ యూఎస్‌తో ఒప్పందానికి సిద్ధమవుతున్నారంటూ కొందరు ఇరానియన్లు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు.

**పెద్ద ఎత్తున నిరసన..**
అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, మషాద్ నగరంలోని విదేశాంగ శాఖ కార్యాలయం ముందు అనేక మంది అతివాదులు పెద్ద ఎత్తున నిరసనకు తెరతీశారు. యూఎస్‌తో ఒప్పందం గురించి మంత్రి అరాగ్జీ ప్రస్తావించిన అనంతరం దేశంలో ఆగ్రహావేశాలు ఉప్పందుకున్నాయి. అనేక మంది అరాగ్జీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన దేశానికి తలవంపులు తెచ్చే పని చేశారని, మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రాజధాని తెహ్రాన్‌తో పాటు అనేక ఇతర ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తున్నాయి..

**ఇరాన్ ప్రయోజనాలు దెబ్బతింటాయి..**
యూఎస్‌తో కుదుర్చుకోనున్న ప్రతిపాదిత డీల్‌లో ఇరాన్ ప్రయోజనాలకు రక్షణలు లేవని ఇరాన్‌లోని అతివాద వర్గం ఆరోపిస్తోంది. ఈ డీల్ కుదిరితే హోర్ముజ్ పై ఇరాన్ పట్టుసడలిపోతుందని వారు చెబుతున్నారు. అంతిమంగా ఇరాన్ ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీల్ కోసం అమెరికా చెప్పినట్లులా తలలూపుతున్నారని ఇరాన్ పాలకు వర్గాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ డీల్ కుదిరాక అమెరికా విధించిన నిర్బంధం తొలిగిపోతుందని అరాగ్జీ ఇటీవల చెప్పారు.

# గాల్లో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు..

**ఆరుగురు మృతి.. బ్రెజిల్‌లో ఘటన**



**రియో డి జనీరో**
బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ఆదివారం ఉదయం రెండు హెలికాప్టరు గాల్లో ఢీకొని కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్లలో ఒకటి ఎలక్ట్రిక్ వాహనాలు పార్క్ చేసిన ప్రాంతంలో కూలిపోయింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ హెలికాప్టర్లు ఢీకొనడానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# భారత్‌కు రండి... పెట్టుబడులు పెట్టండి

**– భారత్ ఇన్నొవేట్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోడీ, మాక్రాన్**



**నైస్ (ఫ్రాన్స్)**
వినూత్న ఆలోచనా ధోరణులకు, ఆవిష్కరణలకు, అభివృద్ధికి భారత్ ఒక గమ్యం వంటిదని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. నైస్‌లో భారత్ ఇన్నొవేట్స్ 2026 కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రతి ఒక్క పెట్టుబడిదారుడు, ప్రతి యూనివర్శిటీ, పరిశోధనా సంస్థ, ప్రతి పారిశ్రామికవేత్త అందరూ కూడా భారత్‌కు రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. భారత్‌లో రూపకల్పన చేయండి, భారత్‌లో అభివృద్ధి పరచండి, ప్రపంచం కోసం పరిష్కారాలను సృష్టించండి." అని మోడీ పేర్కొన్నారు. మోడీతో కలిసి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ద్వైపాక్షిక సంబంధాలు, సాంకేతికత రంగంలో విశ్వాసం, సహకారం అనే అంశాలపై ఇరువురు నేతలు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి జై శంకర్, నైస్ మేయర్ పాల్గొన్నారు. ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, దశాబ్ద కాలం క్రితమే భారత్‌ను సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే దేశంగా పరిగణించారని, ఇప్పుడు సాంకేతికతను అందించే దేశంగా ఆవిర్భవించిందని చెప్పారు. రోదసీ రక్షణ పరిశ్రమల కార్యకలాపాల గురించి ప్రస్తావిస్తూ, భారత్‌లో ఆవిష్కరణ వ్యవస్థ కోసం తాను పాటు పడినట్లు మోడీ పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క ఓటు కాపాడుకోవటమే లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీపై జరిగే కుట్రలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందన్నారు. ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరించే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా యాక్టివ్‌గా ఉండి, ప్రతి ఇంటినీ సందర్శించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైనింగ్ కమిటీ ఛైర్మన్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... ఓటరు జాబితా ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. ఎలాంటి పొరపాటు గమనించినా వెంటనే గుర్తించాలని చెప్పారు. అభ్యంతరాలపై అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉన్నందున, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. నియోజకవర్గ బీఎల్ఓల శిక్షకుడు చైతన్య కృష్ణారెడ్డి... ఓటరు జాబితా పరిశీలన, సవరణల ప్రక్రియ, ఇంటింటికి నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై వివరంగా సూచనలు అందజేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్, పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నేనే రోడ్‌పైకి వస్తా

**-వర్షం పడినప్పుడు.. యంత్రాంగమంతా ఫీల్డ్‌లో ఉండాల్సిందే**
**-మున్సిపల్ - పోలీసు విభాగాల మధ్య సమన్వయం లేదు**
**-ఇలాగైతే ఎలా... ప్రాజెక్టుల వద్ద అప్రమత్తంగా ఉండండి**
**-రైతు వేదికల్లో యూరియా ఇవ్వండి**
**-అధికారులందరికీ సీఎం క్లాస్**



**హైదరాబాద్,**
ఈ నెల 1న సమీక్షా సమావేశం నిర్వహించి, వర్షాలపై ముందస్తు సూచనలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 9న వర్షం సమయంలో అధికారులు సరిగా పని చేయలేదని మండిపడ్డారు. వర్షం సమయంలో క్యూర్ ఏరియాలో మునిసిపల్, పోలీస్ అధికారుల మధ్య సమన్వయం లేదని తేల్చి చెప్పారు. వర్షం వచ్చినప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్స్, బ్లాక్ స్పాట్స్, ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల డేటా ఆధారంగా పని చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఫీల్డ్ లో ఉండని అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రాజెక్టుల నిర్వహణకు తక్షణమే నిధులు..
వర్షాల నేపథ్యంలో ప్రాజెక్ట్ ల దగ్గర పటిష్ట చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణ మ్యానువల్ ప్రకారం జరగాలని, ప్రాజెక్టు సంబంధిత ఇంజనీర్లు కచ్చితంగా దానిని అమలు చేయాల్సిందేనన్నారు. ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈ లు ఈ సీజన్‌లో స్థానికంగా ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజనీర్లు ప్రాజెక్టులు వదిలి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టుల మెయింటెన్స్, గేట్ల మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ఇరిగేషన్, మెట్రో వాటర్ బోర్డు, =ఔా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.
రైతు వేదికలను యూరియా పంపిణీ కోసం ఉపయోగించుకోవాలన్నారు. రైతు వేదికలో యూరియా పంపిణీ బాధ్యతను స్థానిక అగ్రికల్చర్ అధికారికి అప్పగించాలని చెప్పారు. యూరియా పంపిణీలో రెవిన్యూ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లు కర్ణన్, సృజన, వినయ్ క్రిష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్లు సజ్జనార్, రమేష్ రెడ్డి, సుమతి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎంఓ అధికారులు, ఇరిగేషన్, అగ్రికల్చర్, ఆర్ అండ్ బీ, జలమండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# సింగరేణిలో దోపిడీదారులకు స్థానం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఏది అబద్ధమనే వాస్తవాలను ప్రజలముందుకు తీసుకురావాలనే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాల కోసమే అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు. రాజకీయంగా మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ?ప్రజా ప్రభుత్వం చెప్పేది కేవలం నిజాలు మాత్రమేనని, ఆ నిజాన్ని ప్రజల ముందు ఉంచడమే తమ బాధ్యతని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.
సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల చెమట, కఠోర శ్రమ దాగి ఉన్నాయని, వారి ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేసేలా ఎవరు మాట్లాడినా సహించేది లేదు. సింగరేణి యాజమాన్య నిబద్ధతను, సంస్థలోని పారదర్శక విధానాలపై బీఆర్ఎస్ నాయకులు అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రానికి మకుటాయమానమైన సింగరేణి సంస్థను అభాసుపాలు చేయాలనే తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు కేంద్రానికి లేఖలు రాయడం సత్యదూరంగా ఉన్నాయి. ?సొంత రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ భవిష్యత్తును, సింగరేణి సంస్థను వాడుకోవడం సరికాదు అని భట్టి హెచ్చరించారు.
ఇది ప్రజల ఆస్తి..
?సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు. ఇది తెలంగాణ ప్రజల ఆస్తి. ఇక్కడి వనరులు, ఈ వ్యవస్థ, ఈ శక్తి అంతా ప్రజల నుంచి వచ్చిందే. ఇది ఎప్పటికీ ప్రజలకే చెందుతుంది. ??సింగరేణి సంస్థపై దోపిడీదారులు, దేగలు కన్నెత్తి చూసేందుకు కూడా భయపడేలా ప్రజా ప్రభుత్వం అత్యంత ఖచ్చితత్వంతో పని చేస్తుంది. రాజకీయ అవసరాల కోసం సంస్థను వాడుకోవాలని చూస్తే ఊరుకోం. భవిష్యత్తులోనూ సింగరేణి అత్యంత పారదర్శకంగా ముందుకు సాగుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, రవాణా ప్రక్రియలో పూర్తి పారదర్శకతను ప్రజలకు తెలియజెప్పడమే ప్రజా ప్రభుత్వం బాధ్యతన్నారు. మైన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు అక్కడ అమలు అవుతున్న భద్రతా ప్రమాణాలు, బొగ్గు రవాణాకు సంబంధించిన లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ?శ్రీరాంపూర్ ఓసీ మైన్ నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం మరో 28 సంవత్సరాల పాటు ఇక్కడ బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. ?సింగరేణి సంస్థలో జరుగుతున్న ప్రతి ప్రక్రియ అత్యంత ఆధునికంగా, కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా సాగుతోందని వివరించారు.

# అమెరికాకు మోడీ విధేయుడైన సేవకుడు!

**- ట్రంప్ ఆదేశాలను యథాతథంగా పాటిస్తున్నారు**
**-భారతీయుల మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు చెప్పలేదు**
**-సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా?**
**- మోడీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు**



**న్యూఢిల్లీ:**
ఒమన్ తీర ప్రాంతంలో అమెరికా జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతిచెందిన ఘటన దేశంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ దాడులపై విచారం వ్యక్తం చేయకపోగా, భారత్‌ను ఉద్దేశించి అమెరికా హెచ్చరికలు జారీ చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒక విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ పోస్టు చేశారు. "ముగ్గురు భారతీయులు మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదు. పైగా ఆదేశాలు జారీ చేస్తోంది. అమెరికా సైనిక ఆదేశాలను తక్షణమే పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనను తాము సహించబోమని అమెరికా అంటోంది. సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా? కానీ ప్రధాని మోడీ మాత్రం విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారు. లోపభూయిష్టమైన ప్రధాని పాలనలో, భారతీయుడిగా ఉండటం అంటే దయనీయమైన దుస్థితిని ఎదుర్కోవడం. విదేశీ శక్తులు మన పౌరులను చంపుతున్నాయి. మన ప్రభుత్వం ఒక విధేయుడైన సేవకుడిలా తలవంచి ఆదేశాలను పాటిస్తుంది." అని – రాహుల్ గాంధీ, అన్నారు మరోవైపు, ఒమన్ తీర ప్రాంతానికి సమీపంలో ఉన్న ఓ చమురు ట్యాంకర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన భారతీయ నావికుడు నిశాంత్ ఉగ్రనాథన్ మృతదేహాన్ని వెంటనే స్వదేశానికి తీసుకురావాలని రాహుల్ డిమాండ్ చేశారు. అతడి మృతదేహం కుల్లిపోయేవరకి వచ్చిందని, మీ సెలేష్యల్ భారత కెప్టెన్ చెప్పినట్లు పేర్కొన్న ఒక పోస్టును రాహుల్ ట్యాగ్ చేశారు. ఒమన్‌లోని డ్రై పోర్టులో నిలిచి ఉన్న ఒక నౌకలో వైద్యపరమైన సమస్యల కారణంగా అతడు మరణించినట్లు మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. అతని పార్థివ దేహం ప్రస్తుతం డ్రై పోర్టులోని నౌకలోనే ఉందని, త్వరగా భారతదేశానికి తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపింది. నౌకా యజమాన్య సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, సంబంధిత భాగస్వాములతోందరితో సమన్వయం చేస్తున్నామని చెప్పింది.

# దేశం దశ, దిశను మార్చేది యువతే



**హైదరాబాద్**
దేశం దిశ, దశను మార్చేది యువతేనని ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆదివారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. నగరంలోని జరిగిన సభలో వాంగ్‌చుక్ మాట్లాడుతూ సీజేపీ ఒక రాజకీయ వేదిక కాదనీ, ప్రతి భారతీయుడిని మేల్కొల్పడమే దాని ప్రాథమిక లక్ష్యమని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే సంస్థల్లో వ్యవస్థాగత సమస్యలు సరిదిద్దడంతో పాటు పారదర్శకత, జవాబుదారీ తనం ఉండేలా చూడడంపై దేశం దృష్టి పెట్టాలన్నారు. ప్రధానమంత్రితో సహా ప్రతి ఒక్కరూ జవాబుదారీగా ఉండాలని తెలిపారు. 17 లక్ష?ల మంది విద్యార్థుల జీవితాల తో చెలగాటమాడి, ఐదుగురి మరణానికి కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ, లేదంటే ఎన్డీఏ సర్కార్ ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల గొంతులు అణచివేయకుండా, పౌరులు నిర్భయంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేలా దేశంలో పరిస్థితులు ఉండాలన్నారు. భయం, ద్వేషం లేని(ముక్త్ ) భారతే సీజేపీ లక్ష్యమని చెప్పారు. కేబీఆర్ పార్క్, మూసీ పరిరక్షణ కోసం తెలంగాణలో జరుగుతున్న పోరాటాలను ఆయన ప్రశంసించారు. 50 ఏండ్ల క్రితం సింగపూర్ దేశం ఇండియాతో పోల్చితే అత్యంత దిగువన ఉండేదని గుర్తు చేశారు.

# భద్రాద్రి జిల్లాలో భూప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

రాజమండ్రికి వాయవ్య దిశగా 111 కి.మీ దూరంలో భూగర్భంలో 10 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమైనట్లు గుర్తించారు. ఈ స్వల్ప భూకంపంతో ఎలాంటి నష్టం వాటిల్లినట్టు నివేదికలు అందలేదని ప్రకటించారు. గోదావరి నదీ తీర ప్రాంతాల్లో ఇలాంటి భూ ప్రకంపనలు వచ్చే ప్రమాదం ఉండటంతో అక్కడి ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# 'ఇండియా'పార్టీల్లో అంతర్మథనం

**కాంగ్రెస్ వెన్నుపోటు రాజకీయాలతో ఇప్పటికే దూరమైన డీఎంకే, ఆప్**
**రాహుల్ వైఖరితో పార్టీల్లో విసుగు**
**'హగ్' వ్యాఖ్యలపై లెఫ్ట్ గరం గరం**



న్యూఢిల్లీ
: కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పాటైన ప్రతిపక్ష ఇండియా కూటమి బీటలు వారుతున్నది. కాంగ్రెస్ వైఖరితో మిత్రపక్షాల్లో అంతర్మథనం మొదలైంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వైఖరి బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉన్నదని కూటమి పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ 'వెన్నుపోటు' రాజకీయాలతో ఇప్పటికే కూటమికి డీఎంకే, ఆప్ దూరమయ్యాయి. తాజాగా రాహుల్ చేసిన 'హగ్' వ్యాఖ్యలపై సీపీఎం ఫైర్ అయింది. కేరళలో రాజకీయ వైరుధ్యం కారుణంగా ఆ రాష్ట్ర మాజీ సీఎం విజయన్‌ను ఆలింగనం చేసుకోలేనన్న రాహుల్ వ్యాఖ్యలపై ఆ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాహుల్ వైఖరి కూటమి ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నదని విజయన్ మండిపడ్డారు. 'ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఫొటోలు ఇంటర్నెట్ అంతటా ఉన్నాయి. ఆయన ఎవర్ని ఆలింగనం చేసుకుంటారన్న దానిపై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి అభ్యంతరం లేదు. ఆ వ్యాఖ్యల వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశమే ముఖ్యం. ఇండియా కూటమి పట్ల ఆయన వైఖరిని ఇవి ప్రతిబింబిస్తున్నాయి' అని పేర్కొన్నారు.

# నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌లోనే ప్రకటించారు. 49 రోజుల వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు జూన్ 12న పునః ప్రారంభమవుతాయని అందులో తెలిపారు. ఆ ప్రకారంగా 2026-27 విద్యా సంవత్సరం ఈ నెల 12 నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా.. ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తుల మేరకు పాఠశాలలను ఈనెల 15 నుంచి పునః ప్రారంభించాలని నిర్ణయించారు. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఈ నెల 7న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 13 రెండో శనివారం, 14 ఆదివారం ఉన్నందున అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలను ఈ నెల12కు బదులుగా 15న తిరిగి తెరవాలని నిర్ణయించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాలల పునఃప్రారంభం వాయిదా పడటం వల్ల కోల్పోయిన విద్యా సమయాన్ని భర్తీ చేయడానికి 2026-27 విద్యా క్యాలెండర్ ప్రకారం నిర్ణయించిన బోధనా దినాలను ఖచ్చితంగా పాటించేలా చూసేందుకు, పాఠశాల విద్యా శాఖ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు జులై నెల రెండో శనివారాన్ని సాధారణ పనిదినంగా పరిగణించాలని నిర్ణయించినట్టు డైరెక్టర్ ప్రకటించారు. రాష్ట్రంలో 24,672 ప్రభుత్వ పాఠశాలలుండగా.. సుమారు 11వేల వరకు ప్రయివేటు పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలలన్నీ సోమవారం పున:ప్రారంభం కానున్నాయి

# డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ జాబితాలో పూసల కులం చేర్పు చారిత్రాత్మక నిర్ణయం

**- దశాబ్దాల సామాజిక గుర్తింపు పోరాటానికి ఫలితం దక్కింది.**

**- రాష్ట్ర ప్రభుత్వానికి పూసల సంఘం కృతజ్ఞతలు:సిద్దిపేట జిల్లా పూసల సంఘం మాజీ ఉపాధ్యక్షులు ముదరకోళ్ల యాదగిరి.**



**దౌల్తాబాద్ జూన్ 14( సామజిక తెలంగాణ )** తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతుల సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా పూసల కులాన్ని డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ (డీనోటిఫైడ్ అండ్ నోమాడిక్ ట్రైబ్స్) జాబితాలో చేర్చడం పట్ల సిద్దిపేట జిల్లా పూసల సంఘం మాజీ ఉపాధ్యక్షులు (దౌల్తాబాద్) ముదరకోళ్ల యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల వర్గ ప్రజలకు ఈ నిర్ణయం ఒక చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పూసల కులానికి ప్రత్యేక గుర్తింపు కల్పించాలనే డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతోందన్నారు. సమాజంలోని వెనుకబడిన, సంచార జీవనం సాగించే అనేక కుటుంబాలు తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని చెప్పారు. ప్రభుత్వ రికార్డుల్లో సరైన గుర్తింపు లేకపోవడం వల్ల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అనేక అవకాశాలను కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఇలాంటి నేపథ్యంలో పూసల కులాన్ని డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ జాబితాలో చేర్చడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందే అవకాశం ఏర్పడిందన్నారు. ఈ నిర్ణయం వల్ల పూసల వర్గానికి చెందిన యువతకు విద్యా రంగంలో ప్రోత్సాహం, ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పథకాల ప్రయోజనాలు, సామాజిక భద్రతా కార్యక్రమాల అమలు మరింత సులభతరం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పూసల కుల ప్రజల సమస్యలను గుర్తించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయ స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పూసల సంఘాలు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చేసిన కృషికి ఇది ఫలితమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో డీఎన్‌టీఎఫ్ఎన్‌టీ జాబితాలో చేర్చబడిన పూసల వర్గ ప్రజలకు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పూసల కులానికి చెందిన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం పూసల సమాజంలో కొత్త ఆశలు నింపిందని, వారి అభివృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని ముదరకోళ్ల యాదగిరి పేర్కొన్నారు.

# డా. అంకిత్ మొఘాను కలిసిన డా. మద్దిశెట్టి సామేలు

**-మహిళలు, బాలల భద్రతపై వినతిపత్రం సమర్పణ**

**-దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు మరియు ఇతర అరాచకాలపై ఎన్సీపీ పార్టీ - ఎన్డీఏ మహాకూటమి తరపున డా. మద్దిశెట్టి సామేలు డా. అంకిత్ మొఘా గారిని కలిసి -వినతిపత్రం సమర్పించారు.**

**సామాజిక తెలంగాణ జూన్ 14 రాజమండ్రి** రాజమండ్రి మహిళలు మరియు బాలల హక్కుల పరిరక్షణ, భద్రత, చట్టపరమైన అవగాహన కల్పన కోసం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న భారీ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావడానికి డా. అంకిత్ మొఘా గారు సూత్రప్రాయంగా అంగీకరించారు.

ముఖ్య అతిథులు మరియు ప్రముఖులు

డా. అంకిత్ మొఘా

ఉపాధ్యక్షులు

ఢిల్లీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (డి సి పి సి ఆర్)

మహిళా మరియు శిశు సంక్షేమ శాఖకు అనుబంధ ప్రజాప్రతినిధి

డా. మద్దిశెట్టి సామేలు



జాతీయ కార్యవర్గ సభ్యులు

ఎన్సీవై తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జి

ఎన్సీపీ పార్టీ – ఎన్డీఏ మహాకూటమి

జి. రోషన్ గుప్తా

బీవైఎస్ఏ (బి వై ఎస్ ఎ) జాతీయ అధ్యక్షులు

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, ఉత్తరప్రదేశ్

కూరపాటి నాగరాజు

ఎన్సీపీ పార్టీ అధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

పలగాని శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ రాష్ట్ర నాయకులు

శివాజీ పాణిగ్రహి

ఒడిశా రాష్ట్ర నాయకులు

వినతిపత్రంలో ప్రస్తావించిన ప్రధాన అంశాలు

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులపై కఠిన చర్యలు తీసుకోవడం.

బాలల హక్కుల పరిరక్షణకు మరింత బలోపేతమైన చర్యలు అమలు చేయడం.




మహిళల భద్రత, సాధికారత మరియు స్వయం ఉపాధి అవకాశాల పెంపు.


మహిళలు, బాలికలకు చట్టపరమైన హక్కులపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహిళలు మరియు బాలల హక్కులపై భారీ అవగాహన సదస్సు నిర్వహించడం. ఈ సందర్భంగా మహిళలు, బాలల సంక్షేమం కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మహిళల భద్రత, బాలల హక్కులు, సామాజిక న్యాయం మరియు అవగాహన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

– ఎన్సీపీ పార్టీ – ఎన్డీఏ మహాకూటమి (ఎన్వైసీ) తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్

# వర్ణయ మల్టీస్పెషల్టి క్లినిక్ ను ఘనంగా ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని




**జూన్ 14 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)** అమీర్పేట్ ధరమ్ కరణ్ రోడ్ ప్రాంగణంలో వర్ణయ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను ఆదివారం మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు ముందుగా వర్ణయా ఎండి డాక్టర్ జైదీప్ సింగ్ డాక్టర్ సిమ్రాన్ కౌర్ చబ్రా గోల్డ్ మెడలిస్ట్ ఎమ్మెల్యే తలసానికి ఘన స్వాగతం పలికారు ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించి బొకేలు అందజేశారు ఎమ్మెల్యే తలసాని రిబ్బన్ కట్ చేసి మల్టీ స్పెషాలిటీ నిర్వాహకులకు డాక్టర్స్ జైదీప్, సిమ్రాన్ కౌర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు గురుద్వారా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ రోజుల్లో ప్రతి మనిషి ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆరోగ్యపరంగా ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే దగ్గరలో ఉన్న డాక్టర్స్ ను సంప్రదించాలని వారి చెప్పిన సూచనలను తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు, ఎమ్మెల్యే తలసాని, అలాగే డాక్టర్ జయదీప్ సిమ్రాన్ కౌర్ మాట్లాడుతూ వర్ణయ క్లినిక్ ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే తలసానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అమీర్పేట్ ధరం కరణ్ రోడ్డు ప్రాంగణంలో అందరికీ అందుబాటులో క్లినిక్ ఉందని ఆర్థోపెడిక్ మరియు ధర్మటాలజీ ట్రీట్మెంట్లు ఉంటాయని ఆర్తోలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్, కీ హోల్ సర్జరీ, షోల్డర్ సర్జరీ నీ యాంకిల్ సర్జరీ, అత్యాధునిక వైద్య వసతులు అందుబాటులో ఉంటాయని అన్నారు అలాగే స్కిన్ కు సంబంధించి స్పెషలైజేషన్ ఎసిటిక్ ప్రొసీజర్, బొటాక్స్ ఫిల్లర్స్, లేజర్ పర్మినెంట్ హెయిర్ రిమూవల్, స్కార్ సర్జరీస్, ఇలా అనేక రకాలు వైద్య వసతులు అందుబాటులో ఉన్నాయని సమస్య చిన్నగా ఉన్నప్పుడే డాక్టర్ను సంప్రదించి వారి యొక్క సూచనలు పాటించాలని అప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు, ఈ



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామాన శేషు కుమారి, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్రెడ్డి, ముత్యాల హనుమంతరావు, జనరల్ సెక్రెటరీ నామాన సంతోష్ మణి కుమార్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, గులాబ్ సింగ్ రాజ పురోహిత్, గోపి లాల్ చౌహాన్, కూతురు నరసింహ , కట్టా బలరాం , ప్రదీప్ గౌడ్, గొలుసులు సత్యనారాయణ క్లినిక్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల పుస్తకాల దందాను ఆపాలి:మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్



**షాద్ నగర్ (సామాజిక తెలంగాణ) జూన్ 14:** రంగారెడ్డి జిల్లా: ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు, షూస్ విక్రయాల దందాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతంగా స్కూల్ యాజమాన్యం సూచించిన షాపుల నుంచే పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్‌లో లభించే పుస్తకాల కంటే 30 నుంచి 60 శాతం వరకు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా కొన్ని పాఠశాలలు తమ లోగోతో పుస్తకాలు ముద్రించి అధిక ధరలకు విక్రయిస్తున్నాయని, పాత పుస్తకాలను కూడా కొత్తవిగా చూపించి అమ్ముతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి రూ.8,000 నుంచి రూ.15,000 వరకు పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ పేరుతో అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలపై కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రేపటి నుంచి అన్ని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లు, పుస్తకాల దందాను అరికట్టాలని విద్యా అధికారులను కోరారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను అందించే కేంద్రాలుగా ఉండాలే గానీ వ్యాపార సంస్థలుగా మారకూడదని, విద్యను లాభార్జన సాధనంగా మార్చడం సమాజానికి హానికరమని అన్నారు. తల్లిదండ్రులు కూడా మేల్కొని తమ హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా హుగ్గేల్లి రాములు



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి జూన్ 14** జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా హుగ్గేల్లి రాములు నియామకమయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు హుగ్గేల్లి రాములు ను నియమించారు. మరియు న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కె. భాస్కర్ రెడ్డి, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా కె .నరేష్ గౌడ్, కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా స్వర్ణ, లను అధిష్టానం ఆదేశం ప్రకారం నియమించారు. వీరి నియామకం పట్ల శేరి జగన్, మంగలి దత్తు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-దోమ మండల ఎంఈఓ వెంకట్**





**సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్14** దోమ మండల పరిధిలోని ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని దోమ మండల కేంద్రంలోనీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా పాఠశాలలో వంట గదులు, వంట పాత్రలు, వాటర్ ట్యాంక్ లు శుభ్రం చేసి పరిశుభ్రమైన కూరగాయలు వాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలియజేశారు. మండలంలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడ సిఎం బ్రేక్ పాస్ట్ స్కీమ్ ప్రారంభం కావడం జరుగుతుందనీ వీరికి ఉదయం 7.00am వరకు టిఫిన్, పాలు, మెనూ ప్రకారం అందించడం జరుగుతుందనీ సిఎం బ్రేక్ పాస్ట్ స్కీమ్ కు దోమ మండలం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం వండే కార్మికులు పాల్గొన్నారు.

## జై సింగరేణి అర్జీ వన్ 11వ ఇంక్లైన్

**- చిలుక శ్రీనివాస్ కి అభినందనలు**



**జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్** సింగరేణి లో 36 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న జిడికె 11వ ఇంక్లైన్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్ కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ జిడికె 11వ ఇంక్లైన్ ను సింగరేణి లో అత్యంత గుర్తింపు కోసం నిరంతరం పాటు పడుతూ , రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి ని మెరుగు పరచడానికి కార్మికుల కు సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించి ఉద్యోగ భద్రత కాపాడుకోవాలని యువ కార్మికుల కు ఎప్పటికప్పుడు తగు సూచనలు అందిస్తూ కార్మికుల మన్ననలు పొందుతున్న శ్రీనివాస్ గారు సింగరేణి లో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ.. అభినందనలు... శుభాకాంక్షలు తెలుపుతున్నాను...

గొడిశల నరేశ్,

సహాయ కార్యదర్శి,

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి),

జిడికె 11వ ఇంక్లైన్ ఫిట్ కమిటి, అర్జీ వన్ ఏరియా.

## 108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం ఆడబిడ్డకు జన్మనిచ్చిన గర్భిణి



దౌల్తాబాద్ జూన్ 14(సామజిక తెలంగాణ )

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన సౌందర్య అనే గర్భిణికి నాలుగో కాన్పు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే దౌల్తాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకుని ఆమెను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలో పిడిచెడ్ గ్రామ సమీపానికి చేరుకోగానే పురిటి నొప్పులు తీవ్రంగా పెరగడంతో అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ టెక్నీషియన్ దేవేందర్ చాకచక్యంగా వ్యవహరించి సౌందర్యకు సుఖ ప్రసవం చేశారు. ఆమె ఆడ శిశు వుకు జన్మనిచ్చింది. ప్రసవానంతరం తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉండటంతో వారిని గజ్వేల్ ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సకాలంలో సేవలు అందించి తల్లి, బిడ్డలను కాపాడిన 108 సిబ్బంది దేవేందర్, ఆర్. నర్సింలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


## అపార్ట్మెంట్ వాసులు అందరూ కలిసి ఉంటే కలదు సుఖం - మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



జూన్ 14 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)

సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారం సనత్ నగర్ లోని మోడల్ కాలనీలో గల పూజిత అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ట్మెంట్ వాసులు అంతా కలిసికట్టుగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గతంలో తన దృష్టికి తీసుకువచ్చిన అనేక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. మోడల్ కాలనీలో రోడ్ల అభివృద్ధి, ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. నీటి కొరత ఉందని తెలపగా, పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎప్పుడు ఏ అవసరమొచ్చినా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు ఎప్పటికప్పుడు అపార్ట్మెంట్ వాసుల సమస్యలను తెలుసుకొని తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పుట్టల శేఖర్,అసోసియేషన్ అధ్యక్షుడు రమణయ్య, ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, బాను కిరణ్, రవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ గౌడ్, భోగి బాలరాజ్, ప్రవీణ్ రెడ్డి, పీయూష్ గుప్త, వసీం, జమీర్, పురుషోత్తం, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో స్కూల్ యాజమాన్యాలు సిండికేట్ గా మారి బుక్స్ మాఫియా



జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు గండి

గోదావరిఖనిలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన పుస్తకాలను కేవలం ఒకే షాపులో విక్రయించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇతర పుస్తక విక్రేతలు ఉండగా ఒకే డీలర్‌కు పుస్తకాల విక్రయ హక్కులు ఎలా వచ్చాయి? ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారు? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ, పుస్తకాల ధరలు కూడా భారీగా ఉండటంతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పోటీ లేకపోవడంతో తల్లిదండ్రులు తప్పనిసరి పరిస్థితుల్లో నిర్ణయించిన అధికధరలకే పుస్తకాలు కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే షాపుకు పుస్తకాల అమ్మకాల గుత్తాధిపత్యం కల్పించడం వెనుక ఉన్న కారణాలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని, పుస్తకాల విక్రయాల్లో పారదర్శకత తీసుకురావాలని, తల్లిదండ్రులపై జరుగుతున్న ఆర్థిక భారం, దోపిడీని అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అనుమతులు లేకుండా బంగారు బిస్కెట్‌ల తయారీ

**-ఆర్మూర్ లో ఇతర కంపెనీల మోనోగ్రామ్ వేసి బంగారు బిస్కెట్ ల తయారీ..**

**-మార్కెట్ కంటే తులంకు వెయ్యి తక్కువ ఎలా అమ్ముతున్నారు**




ఆర్మూర్,జూన్ 14 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ లో కొందరు బంగారు వెండి వ్యాపారం చేసే వర్తకులు అక్రమంగా డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకొని ఎలాంటి అనుమతులు లేకుండా జీఎస్టీని చెల్లించకుండా ఇతర కంపెనీల మోనోగ్రామ్ వేసి రసాయన పొడులు కలిపి బంగారు బిస్కెట్లను తయారు చేసి బంగారం బరువును పెంచుతున్నారు. ఇది కరిగించినప్పుడు 0,200-0,300,0400 గ్రాముల బరువును కోల్పోతుంది.దీన్ని ఆసరాగా చేసుకొని మార్కెట్ కంటే 10 గ్రాముల బంగారానికి వెయ్యి తక్కువ చేసి అమ్ముతున్నారు. ఆర్మూర్ లోని కొందరు వ్యాపారులు మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి బంగారాన్ని తీసుకొచ్చి ఆర్మూర్ లోని తమ దుకాణాల పేరుపై కాకుండా వేరే కంపెనీల పేర్లతో 100 గ్రాముల (10 తులాలు) బంగారు బిస్కెట్లను తయారు చేస్తున్నారు.ఒక రకమైన పౌడర్ ను కలిపి ఈ బంగారు బిస్కెట్లను ఐదారు గురు వ్యాపారులు తయారు చేస్తున్నారు.బంగారాన్ని కొనుగోలు చేయడానికి వచ్చిన వారికి మార్కెట్ కంటే తులానికి వేయి రూపాయలు తక్కువగా విక్రయిస్తున్నారు. వాస్తవానికి బంగారం అసలుదైతే మార్కెట్ కంటే 100 లేదా 200లు ఎక్కువకు అమ్మి లాభపడతారు.కానీ ఆర్మూర్ లోనే బంగారు బిస్కెట్లు తయారు చేసే వారు మార్కెట్ కంటే తక్కువగా విక్రయించి కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నారు.ఇతర వ్యాపారుల దుకాణాలు నడవక బెంబేలెత్తుతున్నారు. మార్కెట్ కంటే రూ.వెయ్యి తక్కువగా లభిస్తున్నందున వినియోగదారులు వీరి వద్ద నుండి బంగారం కొనుగోలు చేస్తున్నారు.ఈ బంగారు బిస్కెట్లు ఆర్మూర్ లోనే తయారైందనే విషయం తెలియక తక్కువకు లభిస్తుందని కొనుగోలు చేసి ఆ తర్వాత నష్టపోతున్నారు.

**999 అనే ముద్రతో బంగారం బిస్కెట్ల తయారీ..**

ఆర్మూర్ లోని కొందరు బంగారాన్ని పరీక్షించే(టెస్టింగ్) సెంటర్ యజమానులు ఇక్కడే బంగారు బిస్కెట్లు తయారు చేస్తున్నారు.దీనిపై 999 ముద్రించి తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. వెయ్యి తక్కువగా విక్రయిస్తుండడంతో అనుమానం వచ్చి కొందరు బంగారాన్ని పరీక్షించగా దానిలో కొంత రసాయన పౌడర్ కలిపి తయారుచేస్తున్నట్లు తేలింది. వాస్తవానికి ఆర్మూర్లో బంగారు బిస్కెట్లు తయారు చేయడానికి బంగారం,వెండి వర్తక వ్యాపారులకు ఎవరికీ అనుమతి లేదు.ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా బంగారు బిస్కెట్లు తయారు చేసి వినియోగదారులకు విక్రయించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు.బంగారు బిస్కెట్ అంటే 999 ఒరిజినల్ అని నమ్మి కొనుగోలు చేసిన వినియోగదారులకు నష్టం వాటిల్లుతుంది.ఆర్మూర్ లో తయారు చేసే బంగారు బిస్కెట్ల విషయమై ప్రభుత్వం విచారణ జరిపి టెస్టింగ్ సెంటర్ షాపుల యజమానులపై చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

# హరినామ సంకీర్తన ద్వారానే కృష్ణ భక్తి భావన

**- విభీషణ్ దాస ప్రభుజీ**



జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి, జూన్ 14:

హరి నామ సంకీర్తన ద్వారానే కృష్ణ భక్తి భావన కలుగుతుందని సంగారెడ్డి జిల్లా కంది అక్షయ పాత్ర, హరేకృష్ణ మందిరం బాధ్యులు విభీషణ్ దాస ప్రభుజీ పేర్కొన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 211వ నగర సంకీర్తన ఎస్ బి హెచ్ కాలనీ హనుమాన్ మందిరం ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ సభలో ప్రభుజీ పాల్గొని భక్తులనుద్దేశించి ప్రవచించారు. సత్య, త్రేతా, ద్వాపర యుగాలలో భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి యజ్ఞ యాగాదులు నిర్వహించేవారని, అయితే కలియుగంలో కేవలం హరినామ సంకీర్తన ద్వారా భగవంతుడిని ప్రసన్నం చేసుకోవచ్చన్నారు. షోడశోపద హరేకృష్ణ మహా మంత్రమే కలి కల్మష నాశనానికి ఉపకరిస్తుందన్నారు. సర్వ జీవకోటికి అన్ని సౌకర్యాలను కల్పించిన దేవ దేవుడిని కీర్తిస్తూ కృతజ్ఞత భావంగా ఉండాలని సూచించారు. గాలిని, ఉష్ణాన్ని, నీటిని, ధాన్యాన్ని సమాకురుస్తున్న భగవంతుడిని సతతం కొలుస్తూనే ఉండాలన్నారు. భగవద్గీత పఠనం ద్వారా జీవన విధానం, సంకీర్తన ద్వారా భక్తి భావన రెండూ లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు వచ్చే నెల 18 న జరుగనున్న జగన్నాథ్ రథ యాత్రను పురస్కరించుకొని పలు సూచనలు చేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్ శివాజీ విగ్రహం నుండి ఆదర్శ నగర్ పార్క్ వరకు జగన్నాథ్ రథ యాత్ర జరిపేందుకు సన్నాహాలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపకల్పన చేయాల్సిందిగా ఆదేశించారు. అంతకుముందు ఎస్ బి హెచ్ కాలోని లోని ప్రధాన వీధులలో శ్రీ కృష్ణ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. నర్సింహా ఆరతి, హనుమాన్ చాలీసా పారాయణం తో సంకీర్తన ముగించగా అవిటి విజయ్ కుమార్ ప్రసాదాన్ని వితరణ చేశారు.

# ఏదుల మండలంలో "మహనీయుల జ్ఞాన చైతన్య బస్ యాత్ర" విజయవంతం

**-మహనీయుల జీవితాలను ప్రజలకు తెలియజేయడమే యాత్ర ప్రధాన ఉద్దేశ్యం**

**- ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్ రెడ్డి**




గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (14):

"మహనీయుల జ్ఞాన చైతన్య బస్ యాత్ర" ఎంతో గొప్ప కార్యక్రమం అని మన సమాజ అభివృద్ధికి, విద్యకు, సమానత్వానికి, సామాజిక న్యాయానికి కృషి చేసిన మహనీయుల జీవితాలను ప్రజలకు తెలియజేయడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యం మని ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందెం సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏదుల మండల కేంద్రంలో మహనీయుల జ్ఞాన చైతన్య బస్సు యాత్ర మండల కేంద్రానికి చేరుకున్నది . ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పందెం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించారాని . విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం గా నిలుస్తుంది అన్నారు బాబూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసి దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు సంత్ సేవాలాల్ మహారాజ్ సేవ, సత్యం, మానవత్వం అనే విలువలను సమాజానికి బోధించారని బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే విద్య ద్వారా సామాజిక మార్పు తీసుకురావాలని కృషి చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వాన్ని ప్రోత్సహించారు.సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచారన్నారు. ఆమె ధైర్యం, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శం మన్నారు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారత రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా యువతకు కలలు కనడం, వాటిని సాధించడం నేర్పించారని . ఆయన జీవితం కృషి, క్రమశిక్షణకు నిదర్శనం అని తెలిపారు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు విశేష కృషి చేసి తెలంగాణ చరిత్రను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు ఇలాంటి మహనీయుల జీవితాలను తెలుసుకోవడం ద్వారా మనం మంచి పౌరులుగా ఎదుగుదామని ప్రజలకు వివరించారు మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి పాటుపడటం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ జ్ఞాన చైతన్య బస్ యాత్రను విజయవంతం చేస్తున్న ఎంపీ మల్లు రవి కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ఈ మహనీయుల స్ఫూర్తి ప్రతి ఇంటికి చేరాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ యాదగిరి, ఏదుల గ్రామ సర్పంచ్ కాటమోని పరశురాం యాదవ్ ,చిర్కపల్లి సర్పంచ్ రవి, గోపాల్ పేట్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు జానకిరామ్ యాదవ్ , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ యాదవ్ , వార్డు సభ్యులు రాముడు యాదవ్,మల్లయ్య యాదవ్,ఏదుల యాదవ సంఘము అధ్యక్షులు లింగస్వామి , ఉల్పలా లక్ష్మారెడ్డి , రాంరెడ్డి ,జనార్దన్ రెడ్డి ,బొల్లె వెంకటయ్,రాజపురం రాముడు, మునేష్, క్రిష్ణయ్య, రాముడు, మల్లయ్య, శేఖర్, శేషయ్య మరియు గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీక గా ప్రభుత్వ పాఠశాలలు కలెక్టర్

- ప్రభుత్వ పాఠశాలలు 928, ప్రైవేట్ 109 మొత్తం 1037 స్కూల్స్ పునఃప్రారంభమవుతున్నాయి.
- 1,26,000 మంది విద్యార్థులు బడిబాట పట్టనున్నారు కలెక్టర్
- మా విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకాలుగా నిలుస్తున్న మా ఉపాధ్యాయులకుశుభాభినందనలు
- ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచన
- తరగతి గదుల్లోకి కొత్త ఉత్సాహంతో విద్యార్థినీ విద్యార్థులు అడుగు పెట్టాలి
- క్రమశిక్షణతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలి
- పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలి.
- బడిబాట కార్యక్రమంలో భాగంగా, మొదటి రోజే విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించాలని స్పష్టం.
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులకు భరోసా.
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.




మెదక్ /కొల్చారం జూన్ 14( సామాజిక తెలంగాణ):- పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో విద్యా ప్రణాళికకు రూపొందించుకొని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సోమవారం నుంచి పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు 928 , ప్రైవేట్ పాఠశాలలు 109. మొత్తం 1037 స్కూల్స్ పునఃప్రారంభమవుతున్నాయని అందులో ప్రభుత్వ 83,000 , ప్రైవేటు 43,000 మొత్తం 1,26,000 మంది విద్యార్థులు బడిబాట పట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ కొత్త పుస్తకాలు, విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఒకటో తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్వాగత కార్యక్రమాలునిర్వహించనున్నారు. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న



భోజన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సాధించారన్నారు. హాజరు శాతం పెంపు, డిజిటల్ బోధనకు ప్రాధాన్యం ఇవ్వనున్నామని తెలిపారు .విద్యార్థి విద్యార్థులు నూతన ఉత్సాహంతో పాఠశాలలో అడుగు పెట్టాలన్నారు కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య నందిస్తున్నామని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పంపించే బాధ్యత తల్లితండ్రుల దేనని గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరాన్ని మనం ప్రారంభిస్తున్న ఈ తరుణంలో, మన పాఠశాల సామరస్యంతో, విజయంతో నిండిపోవాలనిఆకాంక్షించారు.

# విద్యా వ్యాపార మాఫియా దోపిడికి అడ్డుకట్ట వేయాలి

-ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి
-ఎం డి కుతూబ్ ( ఏఐవైఎఫ్ )జిల్లా కార్యదర్శి

మక్తల్ 14 (జూన్ సామాజిక తెలంగాణ) రాజ్యాంగ ప్రాథమిక హక్కులో భాగమైన ఉచిత విద్యను అంగడి సరుకుగా మార్చి కొత్త కొత్త టెక్నాలజీ పేర్లతో పవిత్రమైన విద్య వ్యవస్థను స్వార్థపూరిత కుట్రలతో విద్యను వ్యాపారం చేసిన విద్య మాఫియా దోపిడీలపై ప్రభుత్వం తక్షణమే అడ్డుకట్ట వేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి కుతూబ్ డిమాండ్ చేశారు ఆదివారం అమరచింత మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)అమరచింత మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎం డి కుతూబ్ మాట్లాడుతూ కేజీ నుండి పేజీ వరకు ఉచిత విద్య అనే పాలకుల




నినాదం కేవలం మాటలకే పరిమితం అయ్యాయని విద్య హక్కు చట్టంలోని సూత్రాలు ఫీజుల నియంత్రణ జీవోలు కేవలం పరిపాలన శాఖల పేపర్లకు మాత్రమే పరిమితం చేశారని మండిపడ్డారు నాణ్యమైన విద్య పేరుతో ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అడ్డు అదుపు లేకుండా ఫీజులు దండుకుంటున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతు వేసవిలోనే ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులకు టార్గెట్లు పెట్టి ఇంటింటా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా గెలుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై ఎన్ని కేసులు నమోదు చేశారో ఎన్ని విద్య సంస్థలు సీజ్ చేశారో తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్పొరేట్ విద్యాసంస్థలు జలగల్ల ఫీజుల దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు జీవో నెంబర్ ఒకటి ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు విద్యా సంస్థ నడవడం లేదని అన్నారు ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు దోపిడీ ఆపకపోతే ప్రత్యక్ష దాడులకు వెనుకాడేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ నాయకులు మహమూద్ దయాకర్ అరుణ్ మల్లేష్ యాదవ్ శ్రీకాంత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు

-విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోని వైనం



కొల్చారం, జూన్ 14,( సామాజిక తెలంగాణ):- కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామం పరిధిలో మంగళ్లో బాయికాడి ట్రాన్స్ఫారం ఏరియాలో ప్రమాదకర స్థితిలో విద్యుత్ తీగలు ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు అడుగుభాగం పూర్తిగా తుప్పు పట్టి శిథిలావస్థకు చేరడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభం కింది భాగంలో పెద్ద రంధ్రం ఏర్పడడం వల్ల అది ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. వర్షాలు, గాళ్లు ఎక్కువగా వీచే సమయంలో స్థంభం కూలిపోతే ప్రాణం సంభవించే అవకాశం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రమాదము జరగకముందే స్తంభాలను మార్చి ప్రజల భద్రతను కాపాడాలని రైతులు కోరుతున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- కొల్చారం మండలం బిఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు



కొల్చారం, జూన్ 14( సామాజిక తెలంగాణ):- మెదక్ జిల్లా మండల కేంద్రం కొల్చారంలో యువకులకు వాలీబాల్ కిట్లు అందించిన కొల్చారం బి ఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తమ జీవితాలను సరైన దారిలో మలుచుకోవాలని ప్రతి ఒక్క యువకుడు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని కనబరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం బిఆర్ఎస్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, అంజనిపుత్ర , కొల్చారం యువత అధ్యక్షులు వనమాల శ్రీధర్, వార్డు సభ్యులు చింతల కృష్ణ, నేరెళ్ల సత్యనారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) జండా ఆవిష్కరణ

- తెలంగాణకు కాబోయే సీఎం కవిత




కొల్చారం, జూన్ 14,( సామాజిక తెలంగాణ):- కొల్చారం మండల కేంద్రంలో చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వాన్ని బలపరుస్తూ ఆదివారం కొల్చారం మండలం కేంద్రంలో టిఆర్ఎస్ జండా ఎగరవేసి జెండా పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణకు కాబోయే సీఎం కవితక్క అంటూ చలం గారి అపర్ణ తెలుపుతూ జై టిఆర్ఎస్ జై కవితక్క అంటూ నినాదాలు చేశారు. టీఆర్ఎస్ జెండా పండుగ ఘనంగా జరుపుకున్నారు. మొదటగా కొల్చారం మండలం కేంద్రంలోని రహదారి ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాంచజన్య' సూత్రాలను ప్రతి గడపకూ చేరవేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్య వైద్య వ్యవసాయం ఉపాధి తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి జరగాలి అంటే టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కవితక్కతోనే సాధ్యమని తెలంగాణలో చదివే నిరుపేద విద్యార్థులకు ఉపాధి విద్య వైద్యం ఆమెతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జి చంద్రశేఖర్, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జులు బట్టి అజయ్ ,రమేష్ గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గణేష్ కుమార్, మెదక్ టౌన్ ఇంచార్జ నందకిషోర్,టిఆర్ఎస్ నాయకులు అశోక్, ఈ .రమేష్ ,లలిత యాదవ్, వెంకటేష్, శశిధర్ , స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# నా భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని భూమిని ఇప్పించాలని కోరిన బాధితుడు సుదర్శన్



జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ దినపత్రిక జూన్ 14 : మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన సుదర్శన్ సర్వేనెంబర్ 135 లో గల 12 గంటల భూమిని అదే గ్రామానికి చెందిన శివ గోపాలు నాయుడు దౌర్జన్యంగా అక్రమంగా ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మీడియా ముందు బాధిత రైతు సుదర్శన్ ఆవేదనతో తెలియజేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. గతంలో ఈ భూమి విషయమై గ్రామ పెద్దలతో పంచాయతీ ఏర్పాటు చేసి మాట్లాడుదామని తెలియజేసిన కానీ కూడా శివగోపాల్ నాయుడు ముందుకు రావడంలేదని అన్నారు. చట్ట ప్రకారంగా నా యొక్క భూమి రికార్డు లో ఉన్న కానీ కూడా దౌర్జన్యంగా వ్యవహరిస్తూ 12 గుంటల భూమిని ఆక్రమించుకున్నాడని అన్నారు. గతంలో సర్వేయర్ తో కొలతలు చూపించి హద్దులు ఏర్పాటు చేద్దామని పొలం దగ్గరికి సర్వేయర్ తీసుకువచ్చిన సమయంలో శివ గోపాల్ నాయుడు తన అనుచరులతో దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ఈ విధంగా అక్రమార్జనకు పాల్పడుతున్నాడని అలాంటి వ్యక్తిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# తమ సమస్యలు పరిష్కారించాలంటూ ఎన్.హెచ్.ఎంలు మంత్రి వివేక్ కు వినతి



మందమర్రి జూన్ 14,(సామాజిక తెలంగాణ) వైద్య రంగంలో సేవలు అందిస్తున్న తమ న్యాయమైన డిమాండ్లు,సమస్యలను పరిష్కారించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్. హెచ్. ఎం ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి,శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా మందమర్రి పర్యటనకు వచ్చిన వివేక్ ను జాతీయ ఆరోగ్యమిషన్ ఉద్యోగులు,జేఏసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకవెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఆరోగ్యమిషన్ పరిధిలోని 78 కేడర్లలో సుమారు 17వేల మంది 20ఏళ్లుగా కాంట్రాక్ట్,ఆవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా కొనసాగుతున్నామని చెప్పారు. ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ,సమాన పనికి సమాన వేతనం, పెండింగ్ వేతనాలు, సర్వీస్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లు,సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదని ఉద్యోగులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను తీర్చాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం జేఏసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు,పాల్గొన్నారు.

## పాఠశాలలు నేటి నుంచి పున ప్రారంభం

**-నేడు అమావాస్య కావడంతో స్కూలుకు పిల్లల్ని పంపడానికి సంకోచిస్తున్న తల్లిదండ్రులు**



కొల్చారం, జూన్ 14,( సామాజిక తెలంగాణ):- పాఠశాలలు నేటి నుంచి పున ప్రారంభం కానున్నాయి. ఈనెల 12 వరకు సమ్మర్ హాలిడేస్ ఉండగా ఎండల తీవ్రతతో ప్రభుత్వం ఆదివారం వరకు పొడిగించింది. దీంతో నేడు విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. నేడు అమావాస్య కావడంతో కొందరు పేరెంట్స్ పిల్లల్ని పంపడానికి సంకోచిస్తున్నారు. మరుసటి రోజు మంగళవారం కావడంతో మంచి రోజు కాదని భావిస్తున్నారు. దీంతో బుధవారం నుంచి పంపాలని అనుకుంటున్నారు.

## ఖమ్మం ఘటనలో నిందితునికి కఠిన శిక్ష విధించాలి

**-దోమ మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షుడు బొంపల్లి వెంకటేష్ మాదిగ**



సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్14 ఖమ్మంలో మైనర్ బాలికపై లైకింగ దాడికి ప్రయత్నించిన నిందితుడు మహమ్మద్ గౌస్ ను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన కఠిన చర్యల తీసుకోవాలని దోమ మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న లైకింగా వేధింపులు దాడులు సమాజానికి మచ్చగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలికపై జరిగిన ఈ ఘటన అత్యంత దారుణమైందని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలువాలని వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. నిందితుడిపై వెంటనే పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి వేగవంతమైన దర్యాప్తు నిర్వహించాలని కేసును పోస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని పోలీస్ అధికారులను కోరారు.

## ప్రపంచ రక్త దాతల దినోత్సవం

**-రక్తదానం చేసిన స్వేచ్ఛ ఎన్జీఓ ప్రతినిధులు**
**-డాక్టర్ చల్లా కోటయ్య ఫౌండర్ స్వేచ్ఛ ఎన్జీఓ**



హైదరాబాద్, జూన్14, సామాజిక తెలంగాణ:- ప్రపంచ రక్తదాతల (రక్తదాన) దినోత్సవం సందర్భంగా కామినేని హాస్పిటల్స్ ఎల్బీనగర్ లో తలసీమియా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చల్ల కోటయ్య ప్రముఖ న్యాయవాది తన సంస్థ వాలంటీర్లతో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామినేని హాస్పిటల్స్ అందిస్తున్న ఉచిత సేవలు అమూల్యమైనవి అన్నారు వీలైన ప్రతి ఒక్కరూ ఏ రోజైనా వచ్చి తలసీమియా చిన్నారుల కోసం కామినేనిలో రక్తదానం చేయవచ్చు అని తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం 89864 50534 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కామినేని సిబ్బందితో పాటు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సేవారత్న అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్, పీఆర్వో యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ప్రతి ఓటరు పాల్గొనాలి: దుబ్బాక నియోజకవర్గ ఎస్ఆర్ఐ సమన్వయకర్త పల్లె వంశీకృష్ణ గౌడ్



దౌల్తాబాద్, జూన్ 14 (సామజిక తెలంగాణ) కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలని దుబ్బాక నియోజకవర్గ ఎస్ఐఆర్ సమన్వయకర్త పల్లె వంశీకృష్ణ గౌడ్ కోరారు. ఆదివారం దౌల్తాబాద్‌లోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమం బీజేపీ చేపట్టినది కాదని, కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ప్రక్రియ అని తెలిపారు. దేశంలో ఇప్పటివరకు 13 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించగా, 1952లో కాంగ్రెస్ పాలనలో ప్రారంభమై చివరిసారిగా 2002లో జరిగినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు బీజేపీని విమర్శించేందుకు ఎస్ఐఆర్‌పై ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఓటు హక్కు ఉన్నవారు, కొత్తగా ఓటు హక్కు పొందాల్సినవారు తప్పనిసరిగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని సూచించారు. గతంలో ఓటు వేసిన వారు సైతం బీఎల్‌వోలు అందించే ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా డబుల్ ఓట్లు, దొంగ ఓట్లు, మరణించిన వారి పేర్లు, అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారి ఓట్లు మాత్రమే తొలగించబడతాయని చెప్పారు. అర్హులైన ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన పత్రాలను సమర్పించి తమ స్థానికతను నిరూపించుకోవచ్చని వివరించారు. నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలని, 20 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దేవుడి నర్సింహారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కొత్త సురేందర్ రెడ్డి, బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పోతరాజు కిషన్, బిజెపి సీనియర్ నాయకులు రామస్వామి గౌడ్, మండల కోశాధికారి డాక్టర్ కిషన్, మాజీ మండల ఉపాధ్యక్షుడు గడ్డమీది సామి, బీఎల్ఏ-2 శ్రీకాంత్, మధు యాదవ్, దీప్లా, బూత్ అధ్యక్షుడు శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి వేముల హెచ్చరికలి



జూన్ 13. (సామాజిక తెలంగాణ) నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ క్రింది డిమాండ్లు చేసారు. జూలై 14 లోగా 100 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేసి ప్రారంభించాలి.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పెండింగ్ బిల్లులు చెల్లించి పనులను నెలరోజుల్లోగా పునఃప్రారంభించాలి. భీమ్‌గల్ బస్ డిపోలో బస్సుల కేటాయింపు, కంట్రోలర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నెలరోజుల్లోగా యథా విధంగా పూర్తి స్థాయిలో నడపాలని డిమాండ్ చేసారు. 11.50 కోట్లతో తాము మంజూరు చేసిన అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజి పనులను నెలరోజుల్లోగా పూర్తి చేయాలి. బడా భీమ్‌గల్ బ్రిడ్జి మరమ్మతు పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయాలి. ఈ డిమాండ్లను నెల రోజుల్లోగా పరిష్కరించకుంటే, భీమ్‌గల్ పట్టణ మరియు మండల ప్రజల పక్షాన బీఆర్ఎస్ శ్రేణులను, ప్రజాసంఘాలను కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉధృతమైన నిరసన కార్యక్రమాలు, ప్రజాపోరాటాలు చేపడతామని, ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీస్తామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

## ఎం పి మల్లు రవిని సన్మానించిన గెడ్డం శ్రీనివాస్



జవహర్ నగర్ సామాజిక తెలంగాణ. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ, నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గడ్డం శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి హనుమంతు , రాజానగరం రాజేష్, విష్ణు తదితరులు పాల్గొని ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## హుగ్గెల్లి లో ఘనంగా 176వ పల్లె సంకీర్తన



జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి, జూన్ 14: జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 176 వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామ ఆంజనేయ స్వామి మందిరం నుండి బయలు దేరిన శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. చిన్నారులు రస రమ్య కీర్తనలు ఆలపిస్తూ శోభాయాత్ర జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలో వచ్చే నెల 26న ఉదయం నిర్వహించనున్న జగన్నాథ్ రథ యాత్ర విషయమై సంగారెడ్డి జిల్లా కంది అక్షయ పాత్ర బాధ్యులు శ్రీ విభీషణ్ ప్రభుజీ పలు సూచనలు చేశారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ సహకారంతో గ్రామంలో జగన్నాథ్ రథ యాత్ర ఘనంగా నిర్వహించాలని ఆ రోజు జహీరాబాద్ నగర సంకీర్తన సైతం హుగ్గెల్లి గ్రామంలోనే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జగన్నాథ్ రథ యాత్ర ఉత్సవం నిర్వహించాలని పేర్కొన్నారు. వాలంటీర్ ల ఎంపిక, సేవా కార్యకర్తల విధులు, భక్త జన సమూహాన్ని నియంత్రించడం, రూట్ మ్యాప్, ప్రసాద వితరణ లాంటి కార్యక్రమాలపై భక్తులకు అవగాహన కల్పించారు. ప్రతి భక్తుడు, భక్తురాలు సాంప్రదాయ వస్త్రాలతో ఈ ఉత్సవంలో పాల్గొనాలని అభ్యర్థించారు.

## పిల్లిగుండ్ల గ్రామ ఉపసర్పంచ్ రమేష్ ఘనంగా జన్మదిన వేడుకలు



రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి 14, జూన్ ( సామాజిక తెలంగాణ ). శంకర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామ ఉపసర్పంచ్ రమేష్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై ఉప సర్పంచ్ రమేష్ ను శాలువాతో సత్కరించి, కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పుట్టినరోజులను ఇలాగే జరుపుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి ఆయనను శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లిగుండ్ల గ్రామ సర్పంచి స్వాతి కాంత్ రెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందారం క్రాస్ రోడ్డు వద్ద గంజాయి రవాణా పట్టివేత






**-145 గ్రాముల గంజాయితో యువకుడు అరెస్ట్.**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 14, (సామాజిక తెలంగాణ),: గంజాయి అక్రమ రవాణాపై రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ మండల్ పోలీస్ స్టేషన్ పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఇందారం క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసులు..145 గ్రాముల గంజాయితో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.శనివారం మధ్యాహ్నం జైపూర్ సీఐ నవీన్ ఆదేశాల మేరకు ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో ఇందారం క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులను చూసి ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే అతడిని పట్టుకుని విచారించగా, అతను జైపూర్ ఎస్టీ కాలనీకి చెందిన షేక్ ఆఫ్రీద్ (23)గా తేలాడు. విచారణలో ఆఫ్రీద్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో మహారాష్ట్ర చంద్రపూర్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, జైపూర్ పరిసర ప్రాంతాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు.అతడి వద్ద ఉన్న బ్యాగును పంచుల సమక్షంలో తనిఖీ చేయగా 145 గ్రాముల డ్రై గంజాయి, గంజాయి కొనుగోలు-అమ్మకాలకు ఉపయోగిస్తున్న రియల్‌మీ 6 ప్రో మొబైల్ ఫోన్ లభ్యమయ్యాయి. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ. 3,500గా పోలీసులు అంచనా వేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, సీజ్ చేసిన గంజాయి, మొబైల్ ఫోన్‌తో పాటు ఆఫ్రీద్‌ను కోర్టులో హాజరుపరుస్తామని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. గంజాయి రవాణాను సమర్థంగా అడ్డుకున్న ఎస్ఐ భూమేష్, సిబ్బంది చాకచక్యాన్ని ఏసీపీ అభినందించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# స్వచ్ఛంద రక్తదాన సేవలకు గుర్తింపు
# డా. రాజేశ్వర్ రావుకు గవర్నర్ సత్కారం

కూకట్పల్లి : సామాజిక తెలంగాణ.

రక్తదానం పట్ల సమాజంలో చైతన్యం కలిగిస్తూ, స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ విశిష్ట సేవలందించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెడ్ క్రాస్ శాఖ చైర్మన్, ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఓఎస్డీ డా. ఎస్.ఎం. రాజేశ్వర్ రావును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సత్కరించి పురస్కారాలు అందజేశారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో భారత రెడ్‌క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని గవర్నర్ ప్రారంభించారు. అనంతరం విశిష్ట సేవలందించిన వైద్యులు, అత్యధిక సార్లు రక్తదానం చేసిన దాతలు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, అలాగే కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) కింద భారత రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖకు విశేష సహకారం అందించిన సంస్థల ప్రతినిధులను గవర్నర్ సత్కరించి పురస్కారాలు అందజేశారు. స్వచ్ఛంద రక్తదానోద్యమంలో ప్రజలను భాగస్వాములను చేయడంలో, అవగాహన కల్పించడంలో డా. రాజేశ్వర్ రావు చేస్తున్న కృషికి గాను, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖ ఆయనను "హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు--2026"కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. డా. రాజేశ్వర్ రావు నాయకత్వంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెడ్ క్రాస్ శాఖ చేపట్టిన



సేవా కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. 2023 మార్చి నుంచి 2026 మే వరకు 113 రక్తదాన శిబిరాలను నిర్వహించి 8,279 యూనిట్ల రక్తాన్ని సేకరించగా, ఆ రక్తం తలసేమియా, క్యాన్సర్ రోగులకు ఎంతో ఉపయోగపడింది. అలాగే 467 ఉచిత వైద్య శిబిరాల ద్వారా 24,142 మందికి పైగా వృద్ధులు, దివ్యాంగులు, గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు 20 సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్రమాల ద్వారా 1,865 మందికి శిక్షణ కల్పించారు. శామీర్‌పేటలో వృద్ధుల కోసం 'ప్రణామ్' డే కేర్ సెంటర్, బోయిన్‌పల్లిలో మిస్రీలాల్ మంగీలాల్ మాతా-శిశు ఆసుపత్రిని నిర్వహిస్తూ పేద కుటుంబాలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. వీటితో పాటు టీబీ ముక్త్ అభియాన్, ఆయుష్మాన్ భారత్ పథకం నమోదు, వరద బాధితులకు సహాయక చర్యలు, యువ రెడ్ క్రాస్ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, శాంతిభద్రతల విభాగం డైరెక్టర్ జనరల్ మహేష్ భగవత్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖ ప్రధాన కార్యదర్శి ఢ సీఈఓ ప్రొఫెసర్ శ్రీరాములు, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి, లార్వెన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వరుణ్ విహార్, సీఈఓ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్ పై అవగాహన సదస్సు

**-దిశా,నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**






భువనగిరి,జూన్ 14 సామాజిక తెలంగాణ

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ,ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,అధ్యక్షతన ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన (సర్ ),పై భువనగిరి నియోజ కవర్గ స్థాయి,బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యేగుంటకండ్ల జగదీష్ రెడ్డి విచ్చేసి బూత్ ఏజెంట్లకు మరియు నాయకు లకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతు బీజేపీ ఇతర పార్టీ లకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు చాలా జాగ్రత్తగా ఉండి తమ పార్టీ కి,చెందిన ఓట్లను సర్ లో నమోదు చేయించి మ్యాపింగ్ చేయించాలని అన్నారు. ఎట్టి పరిస్థితి లో ఓట్లను,అకారణంగా లో ప్రభుత్వం తొలగించకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పట్టణ అధ్యక్ష కార్యదర్శి ఏవి కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఖాజా అజీమోద్దీన్ ఎండీ నాజిమ్ ఎండీ అంజద్ ఎండీ ఇస్మాయిల్ మరియు, ఎండీ అంజద్ జిల్లా నాయకులు,బూత్ లెవల్ పార్టీ ఏజెంట్ లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహా ఆది జాంబవ దేవాలయం కమిటీ అధ్యక్షులుగా ఎర్ర యాకన్న



జగద్గిరిగుట్ట : సామాజిక తెలంగాణ.

మహా ఆది జాంబవ దేవాలయ కమిటీ వ్యవస్థాపకులు ఏసురత్నం, ఎర్ర సైదులు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ఎర్ర యాకన్నా, ఉపాధ్యక్షులుగా వల్లూరి బాబు, డి.రాములు, వర్కింగ్ అధ్యక్షులుగా అల్వాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా చిప్పలపల్లి బాబురావు, కోశాధికారిగా వెంకటేష్, సలహాదారులుగా ఉమా మహేష్, దప్పు రామస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి జగద్గిరిగుట్ట డివిజన్ లోని మహా ఆది జాంబవ దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎర్ర యాకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహా ఆదిజాంబవ కమిటీ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి కొరకు సహాయ శక్తులుగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయి కమిటీ ఉపాధ్యక్షులుగా ముఖేష్, రామకృష్ణ, డి రాములు, సహాయ కార్యదర్శులుగా శోభన్ బాబు, తంతాలపల్లి ప్రవీణ్, డి బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉపేందర్, జాయింట్ సెక్రటరీలుగా పోతరాజు సోమన్న, రాజు, ఎర్ర అయిపతి, ప్రజా సంబంధాల అధికారిగా దౌపాటి రమేష్ సభ్యులుగా చెవిటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 121 సార్లు రక్తదానం, ఘనంగా సన్మానం

**-లింగాల రవికుమార్ రక్తదానం అభినందనీయం.**




కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా దిశ లా ఫర్మ్ ఆధ్వర్యంలో రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి ఫేమస్ ఉడిపి టిఫిన్స్ అధినేత లింగాల రవికుమార్‌ను, ఆయన సతీమణి వడ్డే శాంతి మహేశ్వరిని హైకోర్టు ప్రముఖ న్యాయవాది నాగేశ్వర్ రావు పూజారి సత్కరించి అభినందించారు. ఇప్పటి వరకు 121 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రక్తదాత రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమే అన్నారు. తాను ప్రతీ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తానని చెప్పారు. రక్తదానం చేయడం వల్ల నీరసం వస్తుందని కొందరు అపోహపడతారని, అలాంటిది ఏమీ ఉండదని వెల్లడించారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతల దినోత్సవం సందర్భంగా లభించిన ఈ గుర్తింపు తమకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా రక్తదాన సేవలను కొనసాగిస్తామని దంపతులు రవికుమార్, శాంతి మహేశ్వరి తెలియజేశారు.

## జగద్గిరిగుట్ట డివిజన్ RGK కాలనీలో నీటి సమస్యలు, చిరు వ్యాపారుల సమస్యలపై పాదయాత్రలి



కుత్బుల్లాపూర్ సామాజిక తెలంగాణ.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (RGK) కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హన్మంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యలను మరియు చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అతి త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ గణేష్, డీసీసీ స్పోక్స్‌పర్సన్ భారత్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, రషీద్ , పిల్లి ఆంజనేయులు, బుచ్చిరెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మణ్, శ్రీనివాస్, యువరాజ్, మహిళా నాయకురాలు కౌసల్య, చంద్రకళ, అనిత రెడ్డి, మాధవి రెడ్డి తదితరులు, కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.


# మంచిర్యాల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘన సత్కారం

**- తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా సిరిపురం రాజేష్.**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 14, (సామాజిక తెలంగాణ):
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రముఖ న్యాయవాది, సిరిపురం రాజేష్ ని మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఆదివారం మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాజకీయ రంగంలో ఆర్యవైశ్య సమాజానికి గొప్ప గుర్తింపు తీసుకొచ్చిన రాజేష్ నియామకం పట్ల సంఘం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 59వ డివిజన్ కార్పొరేటర్ మాధమ్ శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, రాజేష్ నియామకం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఆర్యవైశ్య సమాజానికి రాజేష్ మరింత సేవ చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.న్యాయవాదిగా ప్రజాసేవలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, సేవాతత్పరత ఆదర్శప్రాయమని,సౌమ్యులు, సేవాతత్పరులు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజేష్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎం ఎల్ ఆర్ కాలేజిస్ అధినేత 60 వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ సామాజిక తెలంగాణ.
మునీరాబాద్ లోని ఓన్వా కన్వెన్షన్ లో జరిగిన మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తండ్రి ఎం ఎల్ ఆర్ కాలేజీల అధినేత మర్రి లక్ష్మారెడ్డి దంపతుల 60వ వివాహ వార్షికోత్సవ వేడుకకు హాజరై వారికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్..అదేవిధంగా మహాదేవపురం కైలాస్ హిల్స్ లో కాంగ్రెస్ నాయకురాలు అంజలి యాదవ్ స్వగృహంలో నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు..

# రామకృష్ణ సంతాప సభ



మందమర్రి జూన్ 14, (సామాజిక తెలంగాణ):
ఇటీవల మరణించిన బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ సంతాప సభను బస్టాండ్ ఏరియాలోని పద్మశాలి భవన్లో నాయకులు, మిత్రులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రమ్యకృష్ణ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే వారిని పేర్కొన్నారు. అతనితో చేసిన పనులు జ్ఞాపకాలు నేటికీ మర్చిపోలేకపోతున్నామని ఎప్పుడు ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారం కోసం ముందు ఉండేవాడే అని సూచించారు.ఆయన మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో లైటింగ్ ఏర్పాటు చేయండి



జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
గోదావరిఖని స్మశాన వాటికలో లైటింగ్ పరిస్థితి లైటింగ్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్మశాన వాటికకు వచ్చే ప్రజలు కాట్నం అయ్యాక పైకి చూస్తారు, కానీ ఇక్కడ లైట్స్ కూడ పైకి చూస్తున్నాయి

# తెలంగాణ ఉద్యమంలో మునీర్ ది కీలకపాత్ర

**-మునీర్ స్ఫూర్తితో సింగరేణిని పరిరక్షిస్తాం..**
**-మునీర్ భాయ్ పుస్తకావిష్కరణ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి.**







జూన్ 14, (సామాజిక తెలంగాణ):
మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టు మునీర్ జీవిత చరిత్ర ఆధారంగా రచించిన మునీర్ భాయ్ (ప్రొలిటేరియన్ జర్నలిస్టు) పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రొ" కోదండ రామ్,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు తో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక,గనుల మరియు ఉపాధి శాఖ మాత్యులు బిడా" గడ్డం వివేక్ వెంకటస్వామి. ముందుగా మునీర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. మునీర్ తో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ,వారి సేవలను స్మరించుకున్నారు. మునీర్ తెలంగాణ ఉద్యమంలో సింగరేణి జె.ఏ.సి ఛైర్మన్ గా కార్మిక లోకాన్ని ఏకం చేసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఈకార్యక్రమంలోవక్తలు మునీర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ చందర్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,ఎమ్మెల్సీ కోదండ రామ్,బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య,సాక్షి మాజీ ఎడిటర్ కె.రామచంద్ర మూర్తి,ఏ.ఐ.టి.యూ.సి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,కెంగర్ల మల్లయ్య,తెలంగాణ ధూమ్ ధామ్ వ్యవస్థాపకుడు, సాంస్కృతిక శాఖ సలహాదారు అంతడుపుల నాగరాజు,జనం సాక్షి ఎడిటర్ రెహమాన్ ఖాన్, గురిజాల రవీందర్ రావు, సీనియర్ జర్నలిస్ట్ హెచ్. రవీందర్,పుస్తక రచయిత రామమూర్తి,వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి,సీనియర్ నాయకులు సొత్తుకు సుదర్శన్,డిసిసి ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్,రాష్ట్ర నాయకులు బండి సదానందం,అందే మంగ,మేడిపల్లి సంపత్, బండారి సూరిబాబు,ఎండి అబ్బాస్,చిన్ననాటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ యూనిఫామ్‌లో ఉన్న ఒక సామాన్య దైవం మన చంద్రయ్య

**-సమాజం నిద్రపోతున్నప్పుడు ఆయన కళ్ళు మేల్కొంటాయి.బాధితుడి కన్నీరు తుడవడానికి ఆయన అడుగులు పరుగు తీస్తాయి**

సామాజిక తెలంగాణ.
పోలీస్ అంటే కేవలం లాఠీ పట్టుకుని భయపెట్టేవాడు కాదు... కష్టాల్లో ఉన్నవాడికి కొండంత అండగా నిలబడేవాడు అని గద్వాల్ ప్రజలకు నిరూపించిన నిజమైన హీరో కానిస్టేబుల్ చంద్రయ్య గారు. ఐదేళ్లుగా ఒకే స్టేషన్‌లో, ఒకే విభాగంలో (Crime Detection) అంతటి నమ్మకాన్ని కాపాడుకుంటూ రావడం వెనుక ఎన్ని త్యాగాలు ఉన్నాయో ఆ దేవుడికే తెలియాలి.

**ఆస్తి పోతే ప్రాణం పోయినట్టుగా ఏడ్చే పేదవాడి గుండె నిబ్బరం ఆయన**

దొంగతనం జరిగి పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన ఏ సామాన్యుడైనా సరే.. "నా కష్టం అంతా పోయింది సార్" అని ఏడిస్తే, "నేనున్నాను" అని భుజం తట్టి, ఎస్ఐ గారి మార్గదర్శకత్వంలో క్రైమ్ సీన్‌కు వెళ్తారు చంద్రయ్య . వందల మంది తిరిగే ఆ గద్వాల్ టౌన్‌లో, ఎక్కడో ఒక మూల ఉండే చిన్న క్లూని పట్టుకుని, కంటికి కనపడని దొంగను పక్కాగా ఊహించడం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. రికవరీ అయిన సొత్తును తిరిగి తీసుకున్నప్పుడు ఆ బాధితుల కళ్ళలో వచ్చే ఆనంద బాష్పాలే



చంద్రయ్య గారి అసలైన ప్రమోషన్లు!

**కంటి నిండా నిద్ర లేదు... ఒంటి నిండా అలసట లేదు**

ఆ ఫ్లైఓవర్ మర్డర్ కేసును ఒక్కసారి గుర్తుచేసుకుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. చేతిలో ఎలాంటి మొబైల్ ఆధారాలు లేవు, క్లూస్ లేవు. కానీ చంద్రయ్య గారి గుండెల్లో మాత్రం "నేరస్తుడు తప్పించుకోకూడదు" అనే కసి ఉంది. ఊరంతా హాయిగా నిద్రపోతున్న అర్ధరాత్రులలో. పదుల సంఖ్యలో ప్రైవేట్ సీసీ కెమెరాల ఫుటేజీలను తెప్పించుకుని, కంప్యూటర్ స్క్రీన్ ముందు కళ్ళు కాయలు కాచేలా చూస్తూ గడిపిన ఆ రాత్రులు. ఆయన డెడికేషన్‌కు నిలువెత్తు సాక్ష్యం. ఆ కఠోర శ్రమే చివరికి నిందితుడి మెడకు ఉచ్చు బిగించింది.

**ఒక తల్లి ప్రాణాన్ని నిలిపిన రక్షకుడు...**

నిజంగా ఆ మైనర్ బాలిక మిస్సింగ్ కేసు విన్నప్పుడు ప్రతి ఒక్కరి కళ్ళు చెమర్చుతాయి. వారం రోజులుగా తిండి తిప్పలు మానేసి, "నా బిడ్డ ఏమైపోయిందో" అని గుండెలు పగిలేలా ఏడుస్తున్న ఆ కన్నతల్లి ఆర్తనాదం చంద్రయ్య గారిని కదిలించింది. 30 నుండి 40 సీసీ కెమెరాలను జల్లెడ పట్టి. బస్టాండ్ కెమెరాలో సరిగ్గా కనపడీ కనపడని ఆ చిన్న నీడను బట్టి, ఆ పసిపాప హైదరాబాద్ బస్సు ఎక్కిందని కనిపెట్టడం మానవాతీతమైన శ్రమ! హైదరాబాద్ లాంటి మహా సముద్రంలో, సీబీఎస్ బస్టాండ్ వద్ద నిందితులను ట్రాక్ చేసి, ఆ అమ్మాయిని సురక్షితంగా తీసుకొచ్చి వాళ్ళ అమ్మ ఒడికి చేర్చినప్పుడు. ఆ తల్లి చంద్రయ్య గారికి మనసులోనే గుడి కట్టి ఉంటుంది.

**సెల్యూట్ చంద్రయ్య**

మీరు కేవలం డ్యూటీ చేయడం లేదు. చట్టంపై, పోలీస్ వ్యవస్థపై సామాన్యుడికి ఉన్న నమ్మకాన్ని కాపాడుతున్నారు. పై అధికారుల నమ్మకాన్ని నిలబెడుతూ, గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన లిమీ అంకితభావానికి, మీ కఠోర శ్రమకు, మీ నిరంతర త్యాగానికి గద్వాల్ ప్రజల తరపున శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం సార్.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**-రక్తదానం మహోన్నతమైన సేవ అని,రక్తదాతలు నిజమైన ప్రాణదాతలు.**
**-మేయర్ కొలగాని శ్రీనివాస్.**

(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)జూన్-14
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ పాల్గొని రక్తదాతలను అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానం మహోన్నతమైన సేవ అని,రక్తదాతలు నిజమైన ప్రాణదాతలని కొనియాడారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానం చేయడానికి అర్హుడని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు.



ప్రమాదాలు,అత్యవసర పరిస్థితులు, అనారోగ్య సమస్యల సమయంలో రక్తం అందక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అలాంటి వారికి రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు.గత 20 సంవత్సరాలుగా 41 సార్లు స్వయంగా రక్తదానం చేస్తూ సమాజంలో రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఇతరులను ప్రోత్సహిస్తున్న డాక్టర్ ఆర్.గోపి కృష్ణను ఈ సందర్భంగా మేయర్ ప్రత్యేకంగా అభినందించారు .సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా ఆసరా ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని మేయర్ అన్నారు.యువత ఎక్కువ సంఖ్యలో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని మానవతా దృక్పథాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల కిరణ్,చాడ ఆనంద్,అభిషేక్, రాజు, నాగరాజు, చిరంజీవి, కిరణ్,ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్.గోపి కృష్ణ,సభ్యులు ఎం. రవిచందర్, ఎస్. నిఖిల్, అద్వైత్ తదితరులు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఉక్కుల అశోక్ నియామకం ఎమ్మెల్యే సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అశోక్.**




ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 14
హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు,ప్రజా,దళిత సంఘాలు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో సంస్థాగత నియామకాల ప్రక్రియలో భాగంగా ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీలో కీలక నియామకం జరిగింది. పార్టీ అధిష్టానం, మనకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సిఫార్సు మేరకు డాక్టర్ ఉక్కుల అశోక్‌ను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కుల అశోక్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా ఎల్లప్పుడూ తనకు మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సాహం అందిస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే డాక్టర్ మల్‌రెడ్డి రంగారెడ్డికి, అలాగే ఈ అవకాశం దక్కడంలో సహకరించిన అంకిత్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ అనురాధకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉక్కుల అశోక్, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన ఉక్కుల అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువై సేవలందించాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. తనకు అప్పగించిన పదవిని గౌరవంగా కాకుండా బాధ్యతగా స్వీకరిస్తున్నానని ఉక్కుల అశోక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనతో పాటు ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. సామాజిక న్యాయం సాధనకు అలుపెరగని పోరాటం చేస్తూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ హరిత ప్రవీణ్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, నాయకులు ఉడుతల రవి గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఉక్కుల అశోక్‌కు రాష్ట్ర స్థాయి పదవి దక్కడంపై ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రసూల్ ను పరామర్శించిన సర్పంచ్ గొర్ల ప్రభాకర్

**-కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు**



తల్లాడ జూన్ 14, సామాజిక తెలంగాణ న్యూస్..
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రసూల్ గత కొంతకాలంగా వెన్నుపూస సమస్యతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఆయన గృహం నందు విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రసూల్ గృహానికి చేరుకొని పరామర్శించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు. పాటించవలసిన నియమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, నాయకులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, చీకటి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు రసూల్ ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# హత్య కేసు లో నిందితుల పై కేసు నమోదు



గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (14)
మండల కేంద్రంలో శనివారం జరిగిన గొర్రెల కాపరి హత్య కేసు లో నిందితుల పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శశిధర్ కథనం మేరకు.. ఏదుల మండలంలోని మాచుపల్లి కి చెందిన బూత్కూరి బాలచంద్రి (50) శనివారం చెన్నూరు శివారులో హత్య కు గురైయ్యాడు. బాలచంద్రి గోపాల్ పేట్ లో లక్ష్మీ వద్ద గొర్రెల కాపరాగా గాసం చేస్తున్నాడు. ఇది ఇలా ఉండగా, అదే గ్రామానికి చెందిన గొల్ల మల్లేష్ తన వద్ద గొర్రెల కాపరిగా గాసం ఉండమని బాలచంద్రిని అడుగగా, దానికి బాలచంద్రి నిరాకరించాడని, తను చేస్తున్న దొంగతనాల విషయం అందరికి చెపుతున్నాడనే అనుమానం మనసుతో పెట్టుకున్న -మల్లేష్ బాలచంద్రి పై కక్ష పెంచుకున్నాడు. శనివారం ఉదయం మల్లేష్ తో పాటు అతడి భార్య సుమతి, తల్లి నీలమ్మ లు కలిసి బాలచంద్రి వద్ద గొడవ పడి, ధారుణంగా కొట్టడంతో, దెబ్బలకు తాళలేక బాలచంద్రి అక్కడిక్కడే ప్రాణాలు వదిలాడు. సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు పంచనామా నిర్వహించారు. ఆదివారం మృతుడి భార్య వరమ్మ ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం వనపర్తి ప్రభుత్వ ధవాఖానాకు తరలించినట్లు ఆయన తెలిపారు.

# మాల మహానాడు ఉపాధ్యక్షుడిగా పులి వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక

**-మాల సంఘ నాయకుల సమక్షంలో పదవీ బాధ్యతల స్వీకరణ.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 14, (సామాజిక తెలంగాణ):
జైపూర్ మండల్ రామారావుపేటలో ఆదివారం జరిగిన మాల మహానాడు సమావేశంలో పులి వెంకటేష్ ని జైపూర్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమానికి జైపూర్ మాల మహానాడు అధ్యక్షులు లింగాల రాజశేఖర్ , పెగడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బల్లం నాగయ్య, ప్రధాన కార్యదర్శి రాదండి కిషోర్ హాజరై వెంకటేష్ కి శాలువా కప్పి, అభినందనలు తెలిపారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన పులి వెంకటేష్ మాల సంఘ బలోపేతానికి, సామాజిక సేవా కార్యక్రమాలకు కృషి చేస్తానని తెలిపారు.సమాజ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, రాదండి దిలీప్, అలుగునూరి బన్నీ తో పాటు రామారావుపేట మాల కుల పెద్దలు పాల్గొన్నారు.

# ఎలిగేడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏలేటి వెంకట్ రెడ్డి



ఎలిగేడు, జూన్ 14 (సామాజిక తెలంగాణ
ఎలిగేడు మండల సర్పంచుల ఫోరం ఎన్నికలు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో ఏలేటి వెంకట్ రెడ్డిను ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కప్పల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా పల్లెర్ల వెంకటేష్ గౌడ్, కోశాధికారిగా మద్దెల రమాదేవి సంపత్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు దుగ్గాల వాణి గోపాలరావు, కవ్వంపల్లి బాపయ్య, గోపు రజిత లక్ష్మారెడ్డి, రంగు లత శ్రీనివాస్, సిద్ధి తిరుపతి, మారం కొమురయ్య, దేవరనేని జమున వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు ఏలేటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, సర్పంచుల సమస్యలు, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఫోరం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు.

# కరీంనగర్ 12వ డివిజన్ లో ఓపెన్ జిమ్ ప్రారంభం






(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రవీణ్ రెడ్డి)జూన్-14
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 12వ డివిజన్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం ప్రధానమంత్రి ఫిట్ ఇండియా స్ఫూర్తితో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఏర్పాటుకరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీ సిరిసిల్ల బైపాస్ రోడ్‌లో సీఎస్ఆర్ నిధులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ఆదివారం ప్రారంభమైంది.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ- వేణు,మానేరు వాకర్స్ అసోసియేషన్ కనుకచారి,అధ్యక్షులు ఆనందం గారు, అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డంతా గుంతల మయం చినుకు పడితే రోడ్డంతా చిత్తడే



ఆమనగల్లు, జూన్ 14 సామాజిక తెలంగాణ
చిన్నపాటి వర్షాలకే రోడ్డంతా చిత్తడిగా మారుతుంది. అసలే ఇరుకైన రోడ్డు, ఆపై వర్షాలు కురిస్తే రోడ్డుపై నడవాలంటే స్థానికులు జంకుతున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డు శాంతినగర్ కాలనీలో ఈ దుస్థితి నెలకొంది. ప్రభుత్వాలు, పాలక వర్గాలు మారినా ఈ రోడ్డు పరిస్థితి మారడం లేదు.. అభివృద్ధి జరగడం లేదు. నల్లాలబాయి నుంచి మాడుగుల వెళ్ళే రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా మారడంతో కాలనీ వాసులకు తీవ్రమైన అవస్థలకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షాలు కురిస్తే వాహనాలు తిరిగితే పక్క నుంచి వస్తున్న వ్యక్తులపై నీళ్లు పడుతున్నాయి. గుంతల మయంగా మారిన ఈ రోడ్డును మరమ్మతు చేయాలని గతంలో కాలనీ ప్రజలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. దీంతో శాంతినగర్ కాలనీ వాసులు ఆందోళన లోనవుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుందని. మున్సిపల్ పాలకవర్గం మారిన రోడ్డు మాత్రం బాగుపడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు గుంతలమయంగా ఉండడంతోపాటు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారడంతో స్థానికులు నిత్యం పడరాని పాట్లు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతు పనులను చేపట్టి ప్రజల సమస్యలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు ..

# చివరి దశలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**- 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత**
**-ధాన్యం కొనుగోలు రైతులకు 786.06**
**- కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ /కొల్చారం, జూన్ 14( సామాజిక తెలంగాణ):-
జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వరకు 91,577మంది రైతుల నుంచి 4,03,545.040 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,73,429 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 786.06 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిపామన్నారు. ఇప్పటి వరకూ 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## బాయిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

**- జిల్లా ఇన్‌చార్జ్ సలేంద్ర కొమరయ్య**




**పెద్దపల్లి, జూన్ 14 సామాజిక తెలంగాణ న్యూస్**

తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న బాయిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ సలేంద్ర కొమరయ్య యాదవ్ పిలుపునిచ్చారు. జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 17న గోదావరిఖనిలో, 18న కరీంనగర్‌లో, 19న మంథని, పెద్దపల్లి, ధూళికట్ట ప్రాంతాల్లో కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారని తెలిపారు. సింగరేణి కార్మికులతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. జిల్లాలో జెండా పండుగలను నిర్వహిస్తూ, పార్టీ పాంచజన్యంలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తారని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశీలకుడు పడాల మనోజ్ గౌడ్, హెచ్‌ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎల్ వెంకట్, మంథని ఇన్‌చార్జ్ బొల్లం బుమేష్, నాయకులు బొంకురి సుభాష్, కల్వల తిరుపతి, సీహెచ్ హనుమాండ్లు, వంశీ, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బాయిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

## దళిత ఉద్యోగిపై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్ చేయాలని డిమాండ్



**పెద్దపల్లి, జూన్ 14 సామాజిక తెలంగాణ న్యూస్**

జూలపల్లి మండలం తొగర్రాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి, దళిత ఉద్యోగి అనంతుల అచ్చయ్యపై జరిగిన దాడిని ఆల్ ఇండియా దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. బీజేపీ జూలపల్లి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్న సమయంలో దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపెల్లి బాపయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పాటకుల మహేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి అశోక్, సీనియర్ నాయకులు బోపెల్లి మమేష్, దొడ్డెబాపు, ఎరవెల్లి సురేందర్‌రాజు, జిల్లెల ప్రశాంత్, పోతుల ప్రవీణ్, మోదుంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు. దళిత ఉద్యోగిపై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఉమామహేశ్వర స్వామి దర్శించుకున్న కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**అమ్రాబాద్, జూన్ 14 సామాజిక తెలంగాణ న్యూస్**

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కుటుంబ సభ్యులతో కలిసి అచ్చంపేట మండలం రంగాపూర్‌లోని శ్రీశైల ఉత్తర ద్వారం ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, గణపతి పూజ, ఉమాదేవి కుంకుమార్చన, స్వామివారి అభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ విశిష్టతను వివరించారు. స్వామివారి శేష వస్త్రంతో కలెక్టర్‌ను సన్మానించి వేద ఆశీర్వచనం పలికారు. కలెక్టర్ కుటుంబంతో కలిసి పాపనాశనం తీర్థాన్ని దర్శించి, ఆలయ పరిసర ప్రాంతాల ఆహ్లాదకర వాతావరణాన్ని కొనియాడారు. అనంతరం నిత్య అన్నదాన సత్రంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, పోలీస్ అధికారులు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బీరం మాధవరెడ్డి, కమిటీ సభ్యులు పవన్ కుమార్, ముఖ్య అర్చకులు వీరయ్య శాస్త్రి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ దర్శనంతో ఆలయ పరిసర ప్రాంతంలో భక్తి వాతావరణం నెలకొంది.

# బడి బాట.. భవిష్యత్తు వైపు తొలి అడుగు

### పెద్దలు పనికి.. పిల్లలు బడికి



విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. సమాజ పురోగతికి, దేశాభివృద్ధికి అక్షరాస్యతే బలమైన పునాది. అలాంటి విద్యను ప్రతి చిన్నారికి చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'బడి బాట' కార్యక్రమం మరోసారి గ్రామీణ ప్రాంతాల్లో విద్యా చైతన్యాన్ని నింపుతోంది. పాఠశాలలు పునఃప్రారంభమైన వేళ, చిన్నారుల అడుగులు అక్షరాల వైపు మళ్లడం ఆనందాన్ని కలిగిస్తుండగా, ప్రతి బిడ్డను బడికి చేర్చాలనే సంకల్పానికి ఈ కార్యక్రమం ప్రతీకగా నిలుస్తోంది. వేసవి సెలవుల అనంతరం బడి గంట మోగగానే పుస్తకాల సంచులు భుజాన వేసుకుని, కొత్త ఆశలతో పాఠశాలల వైపు అడుగులు వేస్తున్న చిన్నారుల దృశ్యాలు ప్రతి గ్రామాన్ని చదువుల పండుగలా మారుస్తున్నాయి. స్నేహితులతో కలిసి నవ్వులు చిందిస్తూ, ఉత్సాహంగా తరగతి గదుల్లోకి అడుగుపెడుతున్న విద్యార్థులు రేపటి భారత భవితకు ప్రతిరూపాలుగా కనిపిస్తున్నారు. వారి కళ్లలో మెరిసే ఆశలు, కలలు సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయి.

'పెద్దలు పనికి.. పిల్లలు బడికి' అనే నినాదం కేవలం ఒక ప్రచార వాక్యం కాదు. అది బాల్యాన్ని కాపాడే సామాజిక బాధ్యతకు ప్రతీక. కుటుంబ పోషణ బాధ్యత పెద్దలపై ఉండాలి గానీ, పిల్లల భుజాలపై కాదు. చిన్న వయసులో పనుల్లో నిమగ్నం చేయడం వల్ల వారి బాల్యం, ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు అన్నీ ప్రమాదంలో పడతాయి. అందుకే బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం సమాజం ముందున్న అత్యవసర కర్తవ్యంగా మారింది. నేటికీ ఆర్థిక సమస్యలు, అవగాహన లోపం, కుటుంబ పరిస్థితుల కారణంగా కొందరు చిన్నారులు విద్యకు దూరమవుతున్నారు. పాఠశాల గడప దాటాల్సిన చేతులు పనిముట్లను పట్టుకోవాల్సిన పరిస్థితులు ఇంకా అక్కడక్కడా కనిపిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే అంశం. ప్రతి చిన్నారి చదువుకునే హక్కును పరిరక్షించడం ద్వారా మాత్రమే సమాన అవకాశాల సమాజాన్ని నిర్మించగలం. ఈ నేపథ్యంలో బడి బాట కార్యక్రమం ప్రాధాన్యం మరింత పెరిగింది. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ విద్యా కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నారు. పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, నాణ్యమైన బోధన వంటి సౌకర్యాల గురించి వివరిస్తూ ప్రతి చిన్నారి బడిలో చేరేలా కృషి చేస్తున్నారు. చదువును మధ్యలోనే మానేసిన విద్యార్థులను తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడంలోనూ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాదు, సామాజిక మార్పుకు కూడా శక్తివంతమైన ఆయుధం. చదువుకున్న పిల్లలు రేపటి బాధ్యతగల పౌరులుగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి, దేశానికి సేవ చేయగలరు. ఒక చిన్నారి విద్యావంతుడైతే ఒక కుటుంబం మారుతుంది; ఒక తరం చదువుకుంటే సమాజమే మారుతుంది. అందుకే ప్రతి ఇంటిలో ఒకే సందేశం ప్రతిధ్వనించాలి--- "పెద్దలు పనికి.. పిల్లలు బడికి." పిల్లల చేతిలో పనిముట్లు కాదు, పుస్తకాలు ఉండాలి. వారి భుజాలపై కుటుంబ భారాలు కాదు, కలలు ఉండాలి. ప్రతి చిన్నారి విద్యాభ్యాసం పూర్తి చేసి తన ఆశయాలను సాకారం చేసుకునే అవకాశం పొందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

**చదువే పిల్లల హక్కు... విద్యే వారి భవిష్యత్తు.**

**ప్రతి చిన్నారి బడిబాట పట్టినప్పుడే సమాజం పురోగతి బాటలో నడుస్తుంది.**

**వ్యాసకర్త**

**కొంపెల్లి సాగర్, కరీంనగర్**



## ఘనంగా పద్మశాలీల ప్రతిభా పురస్కారాల మహోత్సవం



**కరీంనగర్, జూన్ 14 సామాజిక తెలంగాణ న్యూస్**

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, హ్యాండ్లూమ్ టెక్స్టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ అన్నారు. కరీంనగర్ పద్మశాలి కళ్యాణమండపంలో పోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ఉద్యోగులకు పద్మ రత్న పురస్కారాలు అందజేశారు. విద్యార్థులు సోషల్ మీడియా, సినిమాలకు దూరంగా ఉండి కష్టపడి చదువులో రాణించాలని వారు సూచించారు. చేనేతకు నిధులు తీసుకురావడంలో కార్పొరేషన్ కృషి చేస్తుందని తెలిపారు. పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల కృషి వృథా కాకుండా ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతాయని అన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ పోపా ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ దంపతులను ఘనంగా సత్కరించారు. జర్నలిస్టులకు పద్మ రత్న పురస్కారాలు మీడియా రంగంలో విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు కొండ లక్ష్మణ్, మార్త ప్రకాష్‌లకు పద్మ రత్న పురస్కారాలను అందజేశారు. శాలువాతో సత్కరించి మెమొంటోలు ప్రదానం చేశారు. పద్మశాలీల ప్రతిభకు గుర్తింపుగా అందజేసిన ఈ పురస్కారాలు విద్యార్థులు, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

## దేవాలయాల అభివృద్ధికి గ్రామస్థుల సంకల్పం

**హుస్నాబాద్, జూన్ 14 సామాజిక తెలంగాణ**



అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో ఆదివారం గ్రామ పెద్దలు, యువకులు, వివిధ వర్గాల ప్రతినిధులు సమావేశమై బొడ్రాయి, దుర్గమ్మ, హనుమాన్ దేవాలయాల అభివృద్ధిపై చర్చించారు. దేవాలయాల నిర్వహణ, నిర్మాణ పనులను సమర్థవంతంగా చేపట్టేందుకు కులాల ప్రాతిపదికన కమిటీ సభ్యులను నియమించారు. అనంతరం దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకున్నారు. దేవాలయాల అభివృద్ధి గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలందరూ సహకరించి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థుల సమిష్టి సంకల్పంతో దేవాలయాల అభివృద్ధి గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పెద్దలు పేర్కొన్నారు.

## రావుల చెరువు పనులపై మంత్రి శ్రీధర్ బాబు ఆకస్మిక తనిఖీ



**మంథని, జూన్ 14 సామాజిక తెలంగాణ న్యూస్**

: ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ఉదయం మంథని రావుల చెరువు అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సత్వరమే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్‌కు సూచించారు. ఈ తనిఖీలో కౌన్సిలర్ మారుపాక నీహారిక, జంబోజు ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టిజీఆర్‌సి సలహాదారు శశిభూషణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు. రావుల చెరువు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

## ఫిట్ ఇండియా ఓపెన్ జిమ్ ప్రారంభం



**కరీంనగర్, జూన్ 14 సామాజిక తెలంగాణ న్యూస్**

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన ఫిట్ ఇండియా నినాదం స్ఫూర్తిగా కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో ఓపెన్ జిమ్ అందుబాటులోకి వచ్చింది. నగరంలోని 12వ డివిజన్‌లో నాల్కో సీఎస్ఆర్ నిధులతో మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ జిమ్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ప్రజలు శారీరక శ్రమ అలవర్చుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, మానేరు వాకర్స్ సంఘం సభ్యులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నగరంలో మరిన్ని ఆరోగ్య సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు.

# బిజినెస్

## ధరలు పెంచిన బీఎండబ్ల్యూ




ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా.. తన బీఎండబ్ల్యూ, మినీ బ్రాండ్‌ల వాహనాల ధరలను 2 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు జులై 1 నుంచి అమల్లోకి రానుంది. దేశీయంగా తయారయ్యే మోడళ్లతో పాటు, దిగుమతి అయ్యే వాహనాలకు కూడా ఈ ధరల పెంపు వర్తిస్తుంది. రూపాయి విలువ పడిపోవడం, రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు పెరగడమే ఈ నిర్ణయానికి కారణాలని కంపెనీ తెలిపింది. ప్రీమియం నాణ్యతను కొనసాగించడానికే ఈ ధరల సవరణ అవసరమైందని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ హర్దీప్ సింగ్ బ్రార్ పేర్కొన్నారు.

## రియల్‌మీ నార్జో డేస్ సేల్: 5జీ ఫోన్లపై భారీ తగ్గింపు!




తక్కువ ధరలో 5జీ స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి రియల్‌మీ శుభవార్త అందించింది. నార్జో డేస్ సేల్‌లో భాగంగా నార్జో సిరీస్‌కు చెందిన పలు 5జీ మొబైళ్లపై భారీ తగ్గింపు ప్రకటించింది. ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్‌లో జూన్ 16వ తేదీ వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉండనుంది. Narzo 100 lite 5G, Narzo Power 5G, Narzo 90x 5G వంటి మోడళ్లపై గణనీయమైన డిస్కౌంట్లు లభిస్తున్నాయి. Narzo 100 lite 5G అసలు ధర రూ.27,999 కాగా, ఆఫర్‌లో రూ.15,249కే లభిస్తోంది.

## హైదరాబాద్, విజయవాడలో గోల్డ్ రేట్ తులం ఎంతుందంటే.

బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. భారీగా పెరిగిన తర్వాత పసిడి, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, డిమాండ్ తో గతంలో ఎన్నడూ లేని విధంగా పది గ్రాములు లక్షా 70 వేల వరకు పెరిగింది. ప్రస్తుతం లక్షా 49 వేల వరకు ఉంది. పెరిగిన అనంతరం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. మూడు వారాల్లో తులం బంగారంపై దాదాపు 10 వేల వరకు ధర తగ్గింది. మున్ముందు ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం గోల్డ్, సిల్వర్ రేట్లు స్థిరంగా కొనసాగాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. ఆదివారం (జూన్ 14, 2026 ) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.1,49,080 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములు రూ.1,36,650 గా ఉంది.



వెండి కిలోపై రూ.100 మేర తగ్గి రూ.2,60,000 లుగా ఉంది.

**అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.**

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,36,650 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,36,650 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,49,230, 22 క్యారెట్ల ధర రూ.1,36,800 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,60,000 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల ధర రూ.1,36,800 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,60,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.151,200, 22 క్యారెట్ల ధర రూ.1,38,600 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల ధర రూ.1,36,650 ఉంది. వెండి కిలో ధర రూ.2,60,000 లుగా ఉంది.

## రష్యా చమురు దిగుమతుల్లో రెండో స్థానంలో భారత్

మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడినప్పటికీ, భారత ప్రభుత్వం ముందుచూపుతో ఈ సంక్షోభం నుంచి బయటపడింది. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం, మే నెలలో రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేసే దేశాలలో భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద దేశంగా అవతరించింది. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ నివేదిక ప్రకారం, మే నెలలో భారత్ రష్యా నుంచి సుమారు 5.8 బిలియన్ యూరోల (6.7 బిలియన్ డాలర్ల) విలువైన రష్యన్ చమురును దిగుమతి చేసుకుంది. ఇందులో 83 శాతం ముడి చమురు వాటా ఉంది.



## ఫిఫా వరల్డ్ కప్.. 2-0తో టర్కీని చిత్తు చేసిన ఆస్ట్రేలియా!

ఫిఫా వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా జట్టు శుభారంభం చేసింది. కెనడాలోని వాంకోవర్ వేదికగా జరిగిన గ్రూప్-డి ఓపెనింగ్ మ్యాచ్‌లో టర్కీపై 2-0 తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచకప్ బరిలోకి దిగిన టర్కీ జట్టుకు ఆస్ట్రేలియా యువ ఆటగాళ్లు గట్టి షాక్ ఇచ్చారు. మ్యాచ్ ప్రారంభమైన 27వ నిమిషంలోనే ఆస్ట్రేలియా యువ ఫార్వర్డ్ ఆటగాడు నెస్టోరీ ఇరాన్‌కుందా అద్భుతమైన కౌంటర్ ఎటాకింగ్ గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఈ అద్భుత గోల్‌తో ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియా తరఫున గోల్ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఇరాన్‌కుందా సరికొత్త రికార్డు సృష్టించాడు.ఆ తర్వాత టర్కీ ఆటగాళ్లు మ్యాచ్‌ను డ్రా చేయడానికి తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆస్ట్రేలియా డిఫెన్స్ దాన్ని తిప్పికొట్టింది. ముఖ్యంగా 75వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ కానర్ మెట్‌కాఫ్ బాక్స్ వెలుపల నుండి ఒక అద్భుతమైన లో-షాట్‌తో రెండో గోల్ కొట్టి ఆస్ట్రేలియా విజయాన్ని పూర్తిగా ఖాయం చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 22 ఏళ్ల యువ గోల్‌కీపర్ పాట్రిక్ బీచ్ అసాధారణ ప్రదర్శనతో అందరినీ




ఆకట్టుకున్నాడు. టర్కీ జట్టు చేసిన పలు ప్రమాదకరమైన గోల్ ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుని క్లీన్ షీట్ సాధించడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘన విజయంతో ఆస్ట్రేలియా జట్టు గ్రూప్-డి లో 3 పాయింట్లతో టోర్నీని ఉత్సాహంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ గ్రూప్‌లో పరాగ్వేపై 4-1తో గెలిచిన అమెరికా జట్టు అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతోంది.

## కామన్‌వెల్త్ స్క్వాడ్‌లో నీరజ్ చోప్రా..

### గురిందర్వీర్ సింగ్‌కూ చోటు..!

భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా కామన్‌వెల్త్ క్రీడలకు ఎంపికయ్యాడు. దోహా డైమండ్ లీగ్‌కు దూరమైన నీరజ్‌ను భారత అథ్లెటిక్స్ సమాఖ్య ఈ మెగా ఈవెంట్‌కు తీసుకుంది. ప్రస్తుతం వెన్ను గాయం నుంచి కోలుకుంటున్న చోప్రాపై భారీ అంచనాలే ఉన్నాయి. జూలై 23 నుంచి మొదలయ్యే కామన్‌వెల్త్ క్రీడల కోసం ఆదివారం 32 మందితో కూడిన అథ్లెటిక్స్ బృందాన్ని ప్రకటించింది ఏఎఫ్ఐ.ప్రతిష్ఠాత్మక కామన్‌వెల్త్ క్రీడలే లక్ష్యంగా ఫిట్‌నెస్ మెరగుపరచుకుంటున్న నీరజ్ చోప్రాకు స్క్వాడ్‌లో దక్కింది. ప్రస్తుతం స్విట్జర్‌లాండ్‌లో ఉన్న ఈ జావెలిన్ త్రోయర్‌తో పాటు 32 మంది స్క్వాడ్‌లోకి ఎంపికయ్యారు. ఇటీవలే 100 మీటర్ల పరుగులో జాతీయ రికార్డు బద్దలు కొట్టిన గురిందర్వీర్ సింగ్, 200 మీటర్లతో రాణించిన అనిమేశ్ కుజుర్‌లు పతక వేటకు సిద్ధమవుతున్నారు.




కామన్‌వెల్త్ గేమ్స్ అథ్లెటిక్స్ స్క్వాడ్
గురిందర్వీర్ సింగ్ -- 100 మీటర్లు
అనిమేశ్ కుమార్ -- 200 మీటర్లు
గుల్వీర్ సింగ్ -- 5000 మీటర్లు 10000 మీటర్లు
తేజస్ అశోక్ షిర్సే -- 110 మీటర్ల హర్డిల్స్
యశస్ పి- 400 మీటర్ల హర్డిల్స్
సంతోష్ కుమార్ తమిలసరన్ -- 400 మీటర్ల హర్డిల్స్
సర్వేశ్ అనిల్ కుషార, ఆదర్శ్ రామ్ జే, పూజ -- హై జంప్
దేవ్ మీనా -- పోల్ వాల్ట్

శ్రీ శంకర్ ఎమ్, లోకేశ్ సత్యనాథన్ -- లాంగ్ జంప్
ప్రవీణ్ ఛిత్రవేల్, సెల్వా ప్రభు -- ట్రిపుల్ జంప్
సమర్దీప్ సింగ్, తేజిందర్‌పాల్, మన్‌ప్రీత్ కౌర్ -- షాట్ పుట్
నీరజ్ చోప్రా, రోహిత్ యాదవ్, యశ్ వీర్ సింగ్ -- జావెలిన్ త్రో

తేజస్విన్ శంకర్ -- డెకాథ్లాన్ హై జంప్
పరుల్ చౌదరీ -- 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ 5000 మీటర్లు
సీమా పూనియా, నిధి రాణి -- డిస్కస్ త్రో
రవీనా, ప్రియాంక -- 10000 మీ రేస్ వాక్

# స్పోర్ట్స్

## ధీరజ్, కుంకుమ్ పసిడి గురి..

### షాక్ తిన్న కొరియా ఆర్చర్లు..!





అంతర్జాతీయ వేదికపై భారత ఆర్చర్లు అదరగొట్టారు. ప్రతిష్ఠాత్మక వరల్డ్‌కప్ ఆర్చరీలో ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహెంద్ పసిడి గురితో దేశం గర్వించేలా చేశారు. ఆదివారం జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ ఫైనల్లో దక్షిణ కొరియా జంటకు షాకిచ్చిన ధీరజ్, 17 ఏళ్ల కుంకుమ్ స్వర్ణ పతకంతో మెరిశారు. దాంతో, ఒలింపిక్ ఛాంపియన్ అయిన కొరియా ఆర్చర్లు వెండితో సరిపెట్టుకున్నారు.అంటల్యాలో జరిగిన వరల్డ్ కప్ ఆర్చరీలో భారత పతకం ఆశలు మోసిన ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహెద్ ఫైనల్లో చెలరేగిపోయారు. ఒలింపిక్ విజేతలైన కొరియా జంట కిమ్ జె డియోక్ -- ఓహ్ ఎ జిన్‌ను మట్టికరిపించారు. రికర్వ్ మిక్స్‌డ్ ఆర్చరీలో 5-1(37-36, 37-36, 39-39)తో ప్రత్యర్థిని నిలువరించి దేశానికి గోల్డ్ మెడల్ సాధించారు.రెండు నెలల వ్యవధిలో కొరియా జంటపై భారత ఆర్చర్లకు ఇది రెండో విజయం. ఆసియా క్రీడల్లో దీపికా కుమారి, కుంకుమ్ మొహెద్, అంకిత భకత్‌లతో కూడిన భారత త్రయం హోరాహోరీ పోరులో కొరియా ఆర్చర్లను చిత్తు చేసింది.



# రాకుమారిలా ముస్తాబైన శ్రీముఖి..

# డ్యాన్స్.. నా ఫిట్‌నెస్ మంత్రం



బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్. దక్షిణాది చిత్రసీమలో మరో అడుగు వేసింది. దేవరతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. 'పెద్ది'తో పెద్ద సక్సెస్ తన బుట్టలో వేసుకుంది. ఈ చిత్రంలో అందం, అభినయంతో సత్తా చాటింది. ఈ సందర్భంగా జగదేకవీరుడి కుమారుడితో జతకట్టిన ఈ అతిలోక సుందరి కుమార్తె పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి.చాలామంది కాలక్షేపం కోసం డ్యాన్స్ నేర్చుకుంటారు. నేను ఇష్టంతో నేర్చుకున్నాను. నాకు డ్యాన్స్ అంటే ఒక ఎమోషన్. శాస్త్రీయ నృత్యం అంటే మహా ఇష్టం. కథక్ నేర్చుకున్నాను. ఇప్పటికీ నృత్య సాధన కొనసాగిస్తూనే ఉన్నా. ఇది నాకు శారీరక ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ఆరోగ్యాన్ని అందించింది. ఎవరైనా బరువు తగ్గాలనుకుంటే రామ్‌చరణ్‌తో కలిసి డ్యాన్స్ చేస్తే చాలు.. సింపుల్‌గా వెయిట్‌లాస్ అవుతారు. మేము మూడు, నాలుగురోజులపాటు సాంగ్ షూటింగ్ చేసినప్పుడు చివరిరోజు డ్యాన్సర్లందరూ స్లిమ్‌గా అయినట్లు నాకు అనిపించింది. అంతలా డ్యాన్స్ చేసేస్తారు. తన వేగాన్ని అందుకోవడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో డీప్‌ఫేక్, ఏఐ ఆధారిత ఫొటోలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి ఘటన 15 ఏళ్ల వయస్సులో నాకే ఎదురైంది.ఇంటర్నెట్‌లో లోపించిన నైతికత ఆ క్షణంలో నాకు తెలిసొచ్చింది. ఆ పీడకల ఇప్పటికీ నన్ను వెంటాడుతూనే ఉంది. మా అమ్మ సినీ ఇండస్ట్రీలో ఒక తారలా మెరిసింది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా అద్భుతమైన పాత్రల్లో అలరించింది. అందుకే ఆమెకు అభిమాని కానివారంటూ ఎవరూ ఉండరు. నేను కూడా ఆమె అభిమానినే. అమ్మకు తగిన వారసురాలు అనిపించుకునే ప్రయత్నం చేస్తాను. వ్యక్తిగత జీవితాన్ని చెప్పుకొంటే కూడా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టి కొంతమంది పైశాచిక అనందాన్ని పొందుతున్నారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని నా జీవితంలో ఎదురైనా ఓ బాధాకరమైన విషయాన్ని బహిరంగంగా మాట్లాడాను. ఆ సమయంలో మానసికంగా చాలా కుంగిపోయి, కొంతకాలం మద్యం వైపు మళ్లిన విషయాన్ని కూడా నిజాయతీగా చెప్పాను. దానికి కూడా తప్పుడు ప్రచారం చేశారు. పాడ్‌కాస్ట్ నిర్వాహకులు స్పష్టత ఇచ్చేలోపు ఆ అబద్ధం ప్రపంచమంతా పాకిపోయింది. నాకు తెలుగు రాకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడ్డాను. పెద్ది షూటింగ్ ప్రారంభంలో తెలుగు డైలాగులు చెప్పడానికి పెద్ద పెద్ద కసరత్తులే చేశాను. ఆ టైంలో రామ్‌చరణ్ నాకు ఎంతో సహకరించారు. డైలాగులు నేర్పిస్తూ నాలోని కంగారును పోగొట్టారు. ఆయన సెట్‌లో బుద్ధుడిలాగా ప్రశాంతంగా ఉంటారు. టాలీవుడ్‌లో ఇది రెండో సినిమా అయినా రామ్‌చరణ్ సహకారం వల్లే నా నటన మెరుగైంది.

# ఫౌజీ విడుదల అప్పుడేనా?



పానిండియా సూపర్‌స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రెండు సినిమాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. వాటిల్లో ఒకటి హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' కాగా, రెండోది సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్'. వీటిల్లో 'ఫౌజీ' ముందు విడుదల కానున్నది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి కావచ్చింది. నిజానికి ఈ ఏడాది ఆగస్ట్ 14నే ఈ సినిమాను విడుదల చేయాలని ముందు మేకర్స్ భావించారు. కానీ సినిమాను పర్‌ఫెక్ట్‌గా తెరకెక్కించడానికీ, నాణ్యమైన వీఎఫ్ఎక్స్ కోసం కాస్త సమయం తీసుకున్నట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది డిసెంబర్ 3న 'ఫౌజీ'ని విడుదల చేయాలనే ఆలోచనలో టీమ్ ఉన్నట్టు సమాచారం. రెండో ప్రపంచయుద్ధం కాలంనాటి పీరియడ్ డ్రామాగా దర్శకుడు హను రాఘవపూడి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో తిరుగుబాటుదారుడిగా మారిన ఓ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీ సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారు. ఈ పీరియాడిక్ డ్రామాలో అద్భుతమైన ప్రేమకథ కూడా మిళితమై ఉన్నదని వినికిడి. ఇమాన్వీ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద కీలక పాత్రధారులు. విశాల్‌చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ పానిండియా చిత్రాన్ని మైత్రీమూవీమేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్



సోషల్ మీడియాలో ట్రోలింగ్ కారణంగా గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, మౌనంగా భరించిన బుట్టబొమ్మ పూజా హెగ్డే, తాజాగా నోరు విప్పింది. తనపై వస్తున్న నెగెటివిటీకి చెక్ పెడుతూ, ట్రోలర్స్‌కి సరైన సమాధానం ఇచ్చింది. 'నాకు ఇన్‌స్టాలో 30 మిలియన్ల కంటే ఎక్కువమంది ఫాలోవర్లున్నారు. అంతమాత్రాన నా సినిమా విడుదలైతే వారంతా టికెట్లు కొంటారని అనుకోవడం పొరపాటు.సోషల్ మీడియా ఫాలోయింగ్ అనేది జస్ట్ నంబర్ అంతే. అది సినిమా విజయంపై ఏ మాత్రం ప్రభావం చూపలేదు. ఇండస్ట్రీలో కొంతమందికి సోషల్ మీడియాలో కేవలం 5 మిలియన్ల ఫాలోవర్లే ఉంటారు. కానీ థియేటర్లలో వారికి ఉండే క్రేజ్ నెక్ట్స్ లెవల్. వారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల కలెక్షన్లు రాబడతాయి. నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్. దీన్ని బట్టి నేను చెప్పేదేంటంటే.. నాలాంటి హీరోయిన్లకు ప్రేక్షకులే ముఖ్యం. ఏమాత్రం ఉపయోగం లేని ఇన్‌స్టా ఫాలోవర్స్ కాదు' అంటూ ఘాటుగా స్పందించింది పూజా హెగ్డే.

# సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల

అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందఃఅ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది శ్రీలీల ఈ మూవీ తర్వాత తెలుగులో శ్రీలీలకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ధమాకా సినిమా తర్వాత అనేక ప్రాజెక్ట్స్ చేసినప్పటికీ ఆ స్థాయిలో హిట్టు మాత్రం రాలేదు. కానీ వరుసగా ఆఫర్స్ మాత్రం అందుకుంటుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది.అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ప్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ప్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ అమ్మడికి తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది శ్రీలీల. ఈ చిన్నదాని ఫోటోలకు ఫిదా అవుతున్నారు కుర్రకారు



Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com